నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 1-3-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 175 | పేజీలు:4 | వెల: రూ.1/-

మార్చి 7న తెలంగాణ బడ్జెట్..

హైదరాబాద్, ఫిబ్రవరి 28:మార్చి 7 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11:30 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కానుంది

. అదే రోజు రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్ర బడ్జెట్‌కు ఆమోదం తెలిపేందుకు మార్చి 6న సాయంత్రం 5 గంటలకు ప్రగతి భవన్‌లో మంత్రివర్గం సమావేశం కానుంది. సభ ఎన్ని రోజులు జరగాలి అనే విషయంపై బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.

బడ్జెట్ సమావేశాలపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి, సుదీర్ఘంగా చర్చించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌తో పాటు అందుబాటులో ఉన్న మంత్రులు, ఆర్థిక శాఖ కార్యదర్శి, సీఎంవో అధికారులు హాజరయ్యారు.

కీవ్‌ను ఖాళీ చేయండి..

ఉక్రేనియన్లకు రష్యా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ఐదో రోజుకు చేరింది. ఇరు దేశాలు ఒకవైపు చర్చలు జరుపుతూనే మరోవైపు తలపడుతున్నాయి. రాజధాని కీవ్ స్వాధీనానికి రష్యా దళాలు ప్రయత్నిస్తున్నాయి. అయితే ఉక్రెయిన్ ఆర్మీ గట్టిగా ప్రతిఘటిస్తున్నది. ఈ నేపథ్యంలో రష్యా తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. కీవ్ నగరాన్ని ఖాళీ చేయాలని ఉక్రేనియన్లకు సూచించింది. దీంతో సోమవారం ఉదయం కీవ్‌లో వైమానిక దాడి సైరన్లు హోరెత్తాయి.మరోవైపు ఉక్రెయిన్ అధికారులు కూడా పౌరులను అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలు ఇంట్లో లేదా సమీపంలోని బాంబ్ షెల్టర్‌లో ఉండాలని సూచిస్తున్నారు. కీవ్ స్వాధీనానికి రష్యా దళాలు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొడుతున్నట్లు ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. కాగా, రష్యా అధ్యక్షుడు పుతిన్ తీరును ఖండించే పోస్టర్లు కీవ్ వ్యాప్తంగా కనిపించాయి.

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్ల ఇప్పటి వరకు 102 మంది పౌరులు మరణించినట్లు ఐక్యరాజ్య సమితి (యూఎన్) అంచనా వేసింది. చనిపోయిన వారిలో ఏడుగురు పిల్లలు ఉన్నట్లు పేర్కొంది. అలాగే సుమారు నాలుగు లక్షల మంది ప్రజలు ఉక్రెయిన్‌ను వీడినట్లు పేర్కొంది. అయితే ఇరు దేశాల సైనికుల ప్రాణ నష్టం వివరాలు వెల్లడించలేదు.

4,500 మంది రష్యా సైనికులు మృతి: ఉక్రెయిన్ అధినేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: ఉక్రెయిన్‌పై దండెత్తి వచ్చిన రష్యా సైనికుల్లో 4,500 మంది మరణించారని ఆ దేశాధినేత వోలోమిర్ జెలెన్‌స్కీ అన్నారు. అయితే గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న యుద్ధంలో 16 మంది చిన్నారులు చనిపోయారని, 45 మంది గాయపడ్డారని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి ఏడుగురు చిన్నారులు సహా 102 మంది పౌరులు ఉక్రెయిన్‌లో చనిపోయినట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది. ఈ సంఖ్య ఇంతకు మించి ఉంటుందని జెనీవా కేంద్రంగా నడుస్తోన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి పేర్కొంది.ఇక రష్యాకు చెందిన సైనికులను ఉక్రెయిన్ విడిచిపెట్టి వెళ్లిపోయి ప్రాణాలు కాపాడుకోవాలని జెలెన్‌స్కీ హెచ్చ రిస్తున్నారు. రష్యా ప్రభుత్వం పేరు ఎత్తకుండా "మీ కమా ండర్స్ చెప్పేవి నమ్మకండి. మీవాళ్లు చేసే ప్రచారాన్ని నమ్మకండి. మీ ప్రాణాలు ముఖ్యం. అవి కాపాడుకోవా లంటే ఇక్కడి నుంచి వెంటనే వెళ్లిపోండి'' అని ఆయన అన్నారు. ఇక యూరోపియన్ యూనియన్‌లో ప్రత్యేక విధానం ద్వారా ఉక్రెయిన్ తక్షణమే సభ్యత్వం ఇవ్వాలని జెలెన్‌స్కీ కోరారు.

నిజామాబాద్‌లో విషాదం.. ఇద్దరు పిల్లలు సహా తల్లి ఆత్మహత్యాయత్నం

నిజామాబాద్, ఫిబ్రవరి 28:నిజామాబాద్ జిల్లా నందిపేటకు చెందిన ఓ మహిళా పిల్లలతో కలసి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టింది. నందిపేట్ మండలంలోని గుత్ప కెనాల్ లో ఇద్దరు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. స్థానికంగా ఉన్నవారు తల్లిని కాపాడారు. అయితే ఇద్దరు పిల్లలు మాత్రం గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది.

నందిపేట్ మండల కేంద్రానికి చెందిన వారిగా గుర్తించారు. గల్లంతైన వారిలో ఆరు నెలల బాబుతోపాటు రెండు సంవత్సరాల కూతురు ఉంది. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు ఏంటి అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

తాత్కాలిక శిబిరాలతో పోలండ్, హంగేరి సహాయం..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: రష్యా బాంబులు, క్షిపణులతో విధ్వంసం సృష్టిస్తున్న నేపథ్యంలో బతుకుజీవుడా అంటూ సరిహద్దు దేశాలవైపు ప్రజలు పరుగులు తీస్తున్నారు. క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల్లో పిల్లాపాపలను, కొద్దిపాటి సామాన్లను పట్టుకుని సరిహద్దు దేశాలవైపు వెడుతున్నారు. గడచిన మూడు రోజుల్లో దాదాపు 2 లక్షలమంది వలస వెళ్లినట్లు భావిస్తున్నారు. శరణార్థుల కోసం యూరోపియన్ దేశాలు సరిహద్దులను తెరిచి ఉంచుతున్నాయి. గతంలో సిరియానుంచి పెద్దఎత్తున శరణార్థుల వచ్చి సమస్యలు సృష్టించిన నేపథ్యంలో నిజానికి శరణార్థులకు ఆశ్రయం ఇవ్వరాదని గతంలో పోలెండ్, హంగేరీ వంటి దేశాలు కఠిన వైఖరిని అవలంబించాయి. కానీ ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన నేపథ్యంలో వైఖరిని మార్చుకుని ఆశ్రయం ఇవ్వాలని నిర్ణయించాయి. సరిహద్దుల్లో శరవేగంగా తాత్కాలిక శరణార్థి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆహారం, మంచినీరు, ఔషధాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఆయాదేశాల పౌరులూ ఉక్రెయిన్ శరణార్థులకు అండగా ఉంటున్నారు. స్లోవేకియా కూడా ఉక్రెయిన వలసదార్లకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించింది. దాదాపు వంద కి.మి. సరిహద్దులో అగ్నిమాపక దళం శిబిరాలను నిర్మిస్తోంది. గడచిన 24 గంటల్లో తమ భూభాగంలోకి 10,526 మంది శరణార్థులు వచ్చారని స్లోవేకియా ప్రకటించింది. వీరంతా 3 నెలల పాటు అక్కడ తలదాచుకునేందుకు అనుమతిచ్చిం ది.ఉక్రెయిన్ సరిహద్దు దేశాలతో ఉన్న ఒప్పందం వల్ల ఆయా దేశాలకు వెళ్లేందుకు వీసాలు అక్కర్లేదు. అయితే కొన్ని ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. సరిహ ద్దులు దాటి వచ్చే ప్రతి ఒక్కరికి ఆశ్రయం కల్పిస్తామని పోలండ్‌కూడా ప్రకటించింది. గురువారం ఒక్కరోజే దాదాపు 30వేలమంది పోలండ్ సరిహద్దులు దాటొచ్చారు. ఇక మోల్డోవా, రొమేనియాలకు ఎక్కువగా శరణార్థులు వస్తున్నారు. ఒక్కరోజులు 26ఎలమంది వలస వచ్చారు. ఉక్రెయిన్‌నుంచి వచ్చే శరణార్థులను ఆదుకునేందుకు చెచియా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుం ది.మరోవైపు ఐక్యరాజ్యసమితి కూడా స్పంది స్తోంది. సరిహద్దు దేశాలతో నిరంతరం సంప్రదింపులు చేస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో దేశం విడిచివెడుతున్న బాధితులకు అండగా ఉంటామని ఐక్యరాజ్య సమితి శరణార్థుల విభాగం హై కమిషనర్ ఫిలిప్పో గ్రాండీ వెల్లడించారు. మరోవైపు గ్రీస్ కూడా సరిహద్దుల్లో రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసింది.

చరిత్రలో నేటినిజం

తమిళ రక్తరక్తములు మమకేకులను
ప్రకటించుచు పెదవులకు భాగ్యాన్నిచ్చి
చక్కటి మేడుచు తమిళులు
కొక్కి మరుగ నలుచి నాడు "ఎమెర్జెన్సీ" !!

(మార్చి 1 తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పుట్టిన రోజు...)

-రాధశ్రీ

సెల్: 9494481210

రష్యన్ విమానాలకు నో చెప్పిన బెల్జియం..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో రష్యన్ విమానాలను తమ గగనతలంలోకి రాకుండా బెల్జియం నిషేధం విధించింది. బెల్జియం ప్రధాని అలెగ్జాండర్ డి క్రూ ఈ మేరకు ట్విట్టర్‌లో ప్రకటన చేశారు. ప్రజలతో సత్సంబంధాలు నెరపే ఏ దేశానికైనా ఐరోపా సమాఖ్య గగనతలం అందుబాటులో ఉంటుందని, కానీ దుందుడుకు వైఖరితో వ్యవహరించేవారివట్ల కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. రష్యా విమానాల రాకపోకలను నిషేధిస్తూ ఇప్పటికే బల్గేరియా, చెక్ రిపబ్లిగ్, పోలండ్, రొమేనియా తదితర దేశాలు నిషేధం విధించాయి.

కాగా ఇప్పుడు రష్యా కూడా అదే తీరులో స్పందించింది. లిథువేనియా, లాత్వియా, ఎస్తోనియా, స్లోవేనియా విమానాలను తమ గగనతలంలోకి అనుమతించబోమని రష్యా ప్రకటించింది. కాగా ఉక్రెయిన్‌పై రసాయనిక ఆయుధాలను రష్యా ప్రయోగించే ప్రమాదం పొంచి ఉందని బ్రిటన్ విదేశాంగ శాఖ మంత్రి లిజ్ ట్రస్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఉక్రెయిన్‌లోనే ఉండండి.. ప్రవాస చైనీయులకు బీజింగ్ ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:యుద్ధపీడిత ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన తమవారిని దేశానికి తీసుకువచ్చే పరిస్థితులు లేవని, తరలింపు ప్రమాదకరమని, అందువల్ల తదుపరి ఆదేశాలిచ్చేవరకు ఆ దేశంలోనే సురక్షిత ప్రాంతాల్లో బస చేయాలని ప్రవాస చైనీయులకు బీజింగ్ సూచించింది. ఈ మేరకు విస్పష్ట ప్రకటన చేసింది. ప్రవాస చైనీయులను సురక్షితంగా దేశానికి తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొంది.

ఈ మేరకు వియ్‌చాట్ సామాజిక మాధ్యమంలో చైనా రాయబారి ఫాన్ గ్జియాన్ రోంగ్ సుదీర్ఘ వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారని ప్రచారం జరిగిన నేపథ్యంలో రోంగ్ స్పందించారు. సురక్షితంగా దేశానికి చేర్చగలమనే పరిస్థితులు ఏర్పడగానే ఆ పని చేస్తామని వెల్లడించారు.

ఏడుపాయల అమ్మవారి నీ దర్శించుకోనున్నా రాష్ట్ర మంత్రి తలసాని యాదవ్

మెదక్, ఫిబ్రవరి 28, (నేటి నిజం ప్రతినిధి)రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి తలసాని యాదవ్ మంగళవారం వనదుర్గ భవానీ మాతను సందర్శించుకొనుటకు ఏడుపాయలకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి మంగళవారం ఉదయం 11 గంటలకు ఏడుపాయల చేరుకొని హరిత హోటల్ లో విశ్రాంతి తీసుకున్న అనంతరం పదకొండున్నర నుండి పన్నెండున్నర మధ్య వన దుర్గా అమ్మవారిని దర్శించుకున్న అనంతరం తిరిగి హైదరాబాద్ బయలు వెళతారని ఆయన తెలిపారు.

కర్నూలులో భారీగా బంగారు ఆభరణాలు, వజ్రాలు పట్టివేత

కర్నూలు, ఫిబ్రవరి 28:: జిల్లాలోని సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, వజ్రాలు పట్టుబడ్డాయి. సోమవారం తెల్లవారజామున పంచలింగాల అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద వాహనాల తనిఖీల్లో ఈ నిధి బయటపడింది. బంగారం తరలిస్తున్న రాజస్థాన్‌కు చెందిన కపిల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీటి విలువ దాదాపు రూ.39.28 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఎస్ఈబీ సీఐ మంజుల తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా పంచలింగాల అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌లో ఎప్పటిమాదిరిగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న ఎన్ఎల్ 01 బీ 2048 అనే నంబర్ గల నిదా ట్రావెల్స్ ప్రైవేటు బస్సులో తనిఖీ చేయగా రాజస్థాన్‌లోని జున్జున్ పట్టణానికి చెందిన కపిల్ అనే వ్యక్తి బ్యాగులో దాదాపు 840 గ్రాముల బంగారు ఆభరణాలు, 57 వజ్రాలను పోలీసులు గుర్తించారు.

హైదరాబాద్‌లో ఉన్న తన అన్న ఈ నగలను బెంగళూరులోని పలు నగల దుకాణాలకు ఇచ్చి రమ్మన్నాడని, అంతకు మించి తనకేమీ తెలియదని కపిల్ పోలీసులకు చెప్పాడు. ఆభరణాలకు సంభందించి ఈ-వే బిల్లు, ట్రావెలింగ్ ఓచర్, జీయస్టీ బిల్లులు లేకుండా బంగారం, వజ్రాలు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

క్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను తరిలిస్తున్న భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా దేశానికి తీసుకువచ్చేందుకు తరిలించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ మరియు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేస్తున్న ప్రయత్నాలకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని సహాయ సహకారాలను అందిస్తూ పూర్తి సమన్వయంతో పనిచేస్తోంది.

మానవతా దృక్పథంతో అంతర్జాతీయ ప్రయాణికులు తప్పనిసరిగా పాటించవలసి ఉన్న మార్గదర్శకాలను కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సడలించింది. ఉక్రెయిన్ నుంచి తిరిగి వస్తన్న భారతీయులకు ఈ క్రింది మినహాయింపులను అనుమతించింది:

ప్రస్తుతం అమలులో ఉన్న 'అంతర్జాతీయ రాకపోకలకు సంబంధించిన మార్గదర్శకాలు'లో నిర్దేశించబడిన తప్పనిసరి నిబంధనల ప్రకారం ప్రయాణానికి ముందు ప్రీ-బోర్డింగ్ నెగటివ్ ఆర్‌టి-పిసిఆర్ పరీక్ష నివేదిక లేదా పూర్తిగా వ్యాక్సిన్ పొందిన సర్టిఫికేట్ లను ఎయిర్-సువిధ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవలసి ఉంది. ఈ నిబంధన నుంచి ఉక్రెయిన్ నుంచి భారతదేశానికి తిరిగి వస్తన్నవారికి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మినహాయింపు ఇచ్చింది.

ఇంకా, కోవిడ్ -19 వ్యాక్సినేషన్‌ను పొందిన వ్యక్తులు (బయలుదేరిన దేశం/వ్యాక్సినేషన్‌తో సంబంధం లేకుండా) తమ ఆరోగ్య సంరక్షణ కోసం తదుపరి 14 రోజుల పాటు స్వీయ-పర్యవేక్షణలో ఉండాలన్న సలహాతో భారతదేశంలోని వారు చేరుతున్న విమానాశ్రయాల నుంచి బయలుదేరడానికి అనుమతించబడతారు.

ముందస్తు ఆర్‌టి-పిసిఆర్ ఆర్‌టి-పిసిఆర్ పరీక్షను సమర్పించని లేదా కోవిడ్-19 టీకా ను తీసుకోని ప్రయాణీకులను 14 రోజుల పాటు వారి ఆరోగ్యాన్ని స్వీయ పర్యవేక్షణ ఉండాలని సూచిస్తూ వారు తమ నమూనాలను దేశానికి రాగానే సమర్పించేందుకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అనుమతించి,ది. భారతదేశానికి వచ్చిన తర్వాత. పరీక్షలో పాజిటివ్ అని తేలితే, వారు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వైద్యపరంగా పర్యవేక్షణలో ఉంటారు.

ఉక్రెయిన్‌లో ఏర్పడిన రాజకీయ సంక్షోభంతో ఆ దేశంలో పెద్ద సంఖ్యలో భారతీయ జాతీయులు (ప్రధానంగా విద్యార్థులు) చిక్కుకున్నారు. ఉక్రెయిన్ జారీ చేసిన ఎయిర్‌మెన్ నోటీసు లేదా ఎయిర్ మిషన్‌లకు నోటీసు దృష్ట్యా చిక్కుకుపోయిన భారతీయులను విమానాల ద్వారా నేరుగా తరలించడం సాధ్యం కాదు. దీనివల్ల పోలాండ్, రొమేనియా, స్లోవేకియా మరియు హంగేరీ లోని భారతీయ మిషన్లు ఉక్రెయిన్ నుంచి భారతీయ పౌరులను తీసుకురావడానికి మరియు ఆపరేషన్ గంగా ఫ్లైట్ కింద సంబంధిత దేశాల నుంచి భారతదేశానికి చేరవేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి.

28 ఫిబ్రవరి 2022 నాటికి (మధ్యాహ్నం 12:00 గంటల వరకు) ఉక్రెయిన్ నుంచి అయిదు విమానాలు (ముంబయిలో ఒకటి మరియు ఢిల్లీలో నాలుగు) దేశానికి చేరుకున్నాయి. వీటిలో మొత్తం 1156 మంది మంది భారతదేశానికి చేరుకున్నారు, తిరిగి వచ్చిన ప్రయాణికులలో ఏఒక్కరిని ఐసొలేషన్ కు పంపలేదు.

ప్రతి నెలా పెన్షన్లు ఇస్తున్న ఘనత కేసీఆర్ దే: మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 28: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా పెన్షన్లు అందిస్తున్న ఘతన ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కరోనా కాలంలో ఇతర రాష్ట్రాలు నిలిపివేయగా తెలంగాణలోనే సక్రమంగా పెన్షన్లు అందుతున్నాయన్నారు.రాష్ట్రంలో నూటికి అరవై ఒక్క శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని అందువల్ల రాష్ట్రంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి పల్లె ప్రగతి కింద 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటి వరకు 8 వేల 6 వందల 29 కోట్ల రూపాయలు గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్ గా విడుదల చేశామని మంత్రి చెప్పారు.

సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో రూ.5.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న జిల్లా ప్రజా పరిషత్ నూతన భవన నిర్మాణపు పనులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో కలసి శంకుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా 1300 వందల కోట్లు నిధులను వికారాబాద్ జిల్లాకు కేటాయించి జిల్లాలోని అన్ని అవాసాలకు సురక్షితమైన తాగునీటి సదుపాయం కల్పించామని ఆయన తెలిపారు.ప్రభుత్వం అందించిన పథకాలు,నిధుల వివరాలు గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం చేయాలని మంత్రి కోరారు. వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 8 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

వికారాబాద్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి జడ్పీటీసీలకు 15 లక్షలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కేసీఆర్ లేకపోతే కొన్ని మైలు రాళ్లు రాష్ట్రం అందుకోక పోతుండేదని, తెలంగాణ సాధన ఆయనతోనే సాధ్యం అయ్యిందని తెలిపారు. బంగారు తెలంగాణ నిర్మాణం ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ చరిత్రలో నిలిచిపోతుందని, ప్రపంచంలోనే అతి పెద్దదైన ఎత్తిపోతల పథకం కేవలం మూడేళ్ళ కాలంలో పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలో అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు.పల్లె ప్రగతి ద్వారా రాష్ట్రంలోని గ్రామాలు గణనీయంగా అభివృద్ధి చెందాయాని అన్నారు.

కోయంబత్తూరు, బెంగళూరు మధ్య డబుల్ డెక్కర్ రైలు.. మార్చి 31నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:అత్యాధునిక సౌకర్యాలతో ప్రయాణికులను అలరించే ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు కోయంబత్తూరు, బెంగళూరు మధ్య తిరిగి ప్రారంభం కానుంది. ఈ ఉత్రిష్ట్ డబుల్ డెక్కర్ ఎయిర్ కండిషన్డ్ యాత్రి (ఉదయ్) ఎక్స్ ప్రెస్‌ను మార్చి 31 నుండి తిరిగి ప్రవేశపెట్టనున్నట్లు భారతీయ రైల్వే, దక్షిణ జోన్ ప్రకటించింది. రైల్వే బోర్డు ఆమోదించిన ప్రకారం రైలు నం.22666 / 22665 కోయంబత్తూర్ ఏని- ఐఖీ బెంగళూరు-కోయంబత్తూరు (బుధవారాలు మినహా) ఉదయ్ ఎక్స్ ప్రెస్ రైళ్లు 31 మార్చి నుండి అమలులోకి వస్తాయని దక్షిణ రైల్వే తెలిపింది. బుధవారం మినహా వారానికి ఆరు రోజులు కోయంబత్తూరు, బెంగళూరు మధ్య ఉదయ్ ఎక్స్ ప్రెస్ నడుస్తుంది.

ప్రయాణికుల సౌలభ్యం కోసం ఉదయ్ ఎక్స్ ప్రెస్ పూర్తిగా ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ తో రూపొందించారు. ఉఖూ ఆధారిత ప్రయాణికుల సమాచార వ్యవస్థ.. చితి-ఈతి సౌకర్యం వంటి కొత్త ఫీచర్లను ఈ రైలులో ఏర్పాటు చేశారు. ఎయిర్ కండిషన్డ్ డబుల్ డెక్కర్ కోచ్‌లు, చైర్ క్లాస్ తో పాటు..- ఇందులో ఫుడ్ వెండింగ్ మెషీన్లు, ప్రయాణికుల కోసం ప్రత్యేకమైన డైనింగ్ ఏరియా కూడా ఉంటాయి.

రైలు మార్గాలు

రైలు 22666 కోయంబత్తూరు జంక్షన్ నుండి ఉదయం 5.45 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.40 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

రైలు 22665 బెంగళూరులో మధ్యాహ్నం 2.15 గంటలకు బయలుదేరి రాత్రి 9 గంటలకు కోయంబత్తూరు జంక్షన్‌కు చేరుకుంటుంది. అధునాతన ఉదయ్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు రిజర్వేషన్‌లు ఫిబ్రవరి 24 నుండి అందుబాటులో ఉంటాయని అధికారులు పేర్కొన్నారు

అమూల్ పాలధర లీటరుకు రూ.2 పెంపు

న్యూఢిల్లీ: అమూల్ పాల ధర రూ.2 రూపాయలు పెరిగింది. 'అమూల్' బ్రాండ్ పేరుతో పాలు, పాల ఉత్పత్తులను విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎంఎంఎఫ్) సోమవారంనాడు ధరల నిర్ణయాన్ని ప్రకటించింది. పెంచిన పాల ధర దేశవ్యాప్తంగా మార్చి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. పెంచిన ధరలతో గుజరాత్‌లోని అహ్మదాబాద్, సౌరాష్ట్ర ప్రాంతాల్లో 500 ఎంఎల్ పాల ధర రూ.30, అమూల్ తాజా ధర రూ.24, అమూల్ శక్తి ధర రూ .27 కానుంది. రూ.2 పెంపుతో అహ్మదాబాద్, ఢిల్లీ ఎన్‌సీఆర్, కోల్‌కతా, ముంబై మెట్రో మార్కెట్లలో ఫుల్ క్రీమ్ మిల్క్ లీటరు రూ.60కి పెరుగుతుంది. లీటర్ టోన్డ్ మిల్క్ అహ్మదాబాద్‌లో రూ.48కి, ఢిల్లీ, ఎన్‌సీఆర్, ముంబై, కోల్‌కతాలో రూ.50కి చేరుతుంది. అమూల్ చివరిసారిగా గత ఏడాది జూలైలో ధరలు పెంచింది. ప్యాకింగ్, లాజిస్టిక్స్, పశువుల దాణా ఖర్చు పెరగడం వంటి కారణాలతో తాజాగా ధరలు పెంచాల్సి వచ్చిందని ఒక ప్రకటనలో పేర్కొంది.

ప్రభుత్వ సలహాదారుగా రిటైర్డ్ పీసీసీఎఫ్ శోభ

హైదరాబాద్, ఫిబ్రవరి 28:ప్రభుత్వ సలహాదారు గా రిటైర్డ్ పీసీసీఎఫ్ శోభ సోమవారం నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇదిలా ఉండగా.. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (ఖఅఅఱ)గా శోభ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. అరణ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అటవీశాఖ ఉన్నతాధికారులతో పాటు పలువురు ఉద్యోగులు ఆమెను ఘనంగా సత్కరించారు.

ఆమె స్థానంలో కొత్త పీసీసీఎఫ్‌గా రాకేశ్ మోహన్ డోబ్రియల్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1988లో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా శోభ విధుల్లో చేరారు. 2019 జూలై 31న పీసీసీఎఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో ఫారెస్ట్ ఫోర్స్‌కు నాయకత్వం వహించిన మొదటి ఐఎఫ్ఎస్ అధికారిగా శోభ గుర్తింపు పొందారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో అడవుల రక్షణ, అటవీ పునరుజ్జీవం, హరితహారం తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు.

తెలంగాణలో జనసేన.. ప్రతి డివిజన్‌లో 100 మంది క్రియాశీల కార్యకర్తలు, త్వరలో సభ్యత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 28: తెలంగాణలో బలం పెంచుకునేందుకు జనసేన పార్టీ పావులు కదుపుతోంది. ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో పార్టీ క్రియాశీల కార్యకర్తలను తయారు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి డివిజన్‌లో కనీసం 100 మంది క్రియాశీల కార్యకర్తలను తయారు చేసి తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని నేతలకు ఆపార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, తెలంగాణ ఇన్‌చార్జి వేమూరి శంకర్‌గౌడ్ తెలిపారు.

క్రియాశీల సభ్యులు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యకర్తలకు కష్టకాలంలో అండగా ఉండేందుకు అధినేత బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నారని చెప్పారు. ఏపీలో ప్రమాదాలకు గురై-న 38 మంది నిరుపేద కార్యకర్తల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ బీమాను పంపిణీ చేశారని గుర్తు చేశారు. ప్రతి జిల్లాలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించాలని, ఇందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో క్రియాశీల సభ్యత్వాలను నమోదు చేయాలన్నారు

వెండి తెర నటుడు, యుద్ధక్షేత్రంలో వీరుడు జెలెన్‌స్కీ

ండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేసిన రెడ్ ఆర్మీ వీరుడు సైమన్ మనుమడు, రియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్, సైబర్ మాట్రిక్స్ కంప్యూటర్ హార్డ్ వేర్ విభాగంలో ప్రొఫెసర్ ఒలక్సాండర్ జెలెన్‌స్కీ, తల్లి ఇంజనీర్ రైమ్మ జెలెన్‌స్కీల కుమారుడైన ఉక్కెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ నేడు ప్రపంచ మానవాళి ముందు వార్ హీరోగా నిలుస్తూ, ప్రశంసలు పొందుతున్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేకుండా మూడేళ్ల క్రితం నటుడిగా అత్యంత ప్రజాదరణతో నేరుగా ఉక్రెయిన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రముఖ హాస్య నటుడు, కథానాయకుడైన 44-ఏండ్ల 'ఒలోడెమిర్ జెలెన్‌స్కీ' చూపుతున్న అద్వితీయ నాయకత్వ లక్షణాలను చూసి ప్రపంచమే ఆశ్చర్య ఆనందాలను వ్యక్తం చేస్తూ బాసటగా నిలుస్తున్నది. గత నాలుగు రోజులుగా యుద్ధోన్మాది రష్యా నియంత వ్లాదమిర్ పుతిన్ దుశ్చర్యలకు కకావికలం అవుతున్న ఉక్రేయిన్ సైనికుల్లో, ప్రజల్లో ధైర్యం నూరిపోయడానికి ఒక వీర సైనికుడిగా ప్రాణాలను సహితం కూడా లెక్కచేయకుండా ఉక్రెయిన్ సైన్యంతో కలిసి ముందడుగు వేస్తున్న జెలెన్‌స్కీ చూపిస్తున్న ధైర్యసాహసాలను ప్రస్తుతించకుండా ఉండలేం. ఏకపక్షంగా రష్యా ప్రకటించిన భీకర యుద్ధంతో ఉక్రెయిన్ సైన్యంతో పాటు సామాన్య జనం కూడా వందల్లో చనిపోవడం, వేలల్లో గాయపడడాన్ని ప్రత్యక్షంగా సామాజిక మాధ్యమాల్లో వీడియోలను, ఫోటోలను వీక్షిస్తున్న విశ్వ జనులు పుతిన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారు. హిట్లర్‌ను తలపిస్తూ, మూడవ ప్రపంచ యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్న బలమైన పుతిన్ సైన్యానికి ధీటైన సమాధానమిస్తున్న ఉక్రెయిన్ జవాన్లు, ప్రజల్లో ధైర్యం నింపే ప్రయత్నంలో భాగంగా అధ్యక్షుడు జెలెన్‌స్కీ టీవీ, సామాజిక మాధ్యమాల్లో తరుచుగా ప్రసంగించడం, వీడియోలు విడుదల చేయడం, సైనికుడిలా యుద్ధక్షేత్రంలో యూనిఫారమ్ ధరించి ముందు నడవడం లాంటి చర్యలు జెలెన్‌స్కీ వ్యక్తిత్వానికి, అధ్యక్షుడిగా పని తీరుకు, దేశాన్ని ఏకతాటిపై నిలుపే నాయకత్వ లక్షణాలకు పట్టం కడుతున్నాయి.

25 జనవరి 1978న జన్మించిన 'ఒలోడెమిర్ జెలెన్‌స్కీ' ఎనిమిది సినిమాల్లో ప్రముఖ నటుడు/హీరో/కమెడియన్‌గా, మూడు టీవీ సీరియల్స్‌లో సమర్థవంతంగా నటిస్తూ, మెప్పిస్తూ ఉక్రెనియన్ ప్రజల మనసులు దోచుకున్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేకుండా 2018లో రాజకీయరంగ ప్రవేశం చేసిన జెలెన్‌స్కీ నేరుగా 2019లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా ఎన్నికై ప్రజల మన్ననలు పొందుతున్నారు. రష్యన్, ఉక్రెనియన్, ఇంగ్లీష్ ధారళంగా మాట్లాడగలిగే జెలెన్‌స్కీ ప్రజల అపూర్వ ఆదరాభిమానాల్ని చూరగొన్నారు. ఆగ్నేయ ఉక్రెయిన్ ప్రాంతంలో పెరిగి పెద్ద వాడైన జెలెన్‌స్కీ 'కేవ్ నేషనల్ ఎకనమిక్ యూనివర్సిటీ' నుంచి న్యాయ పట్టా పొందారు. ఉన్నత విద్య అనంతరం సినిమా, కార్టూన్ ఫిలిమ్స్ నిర్మాతగా, టీవీ కార్యక్రమాల ద్వారా నటుడుగా, ప్రముఖ హాస్య/కథానాయకుడిగా పేరు తెచ్చుకుంటూ 'సర్వెంట్ ఆఫ్ ది పీపుల్' టీవీ సీరియల్ ద్వారా 2015 నుంచి 2019 వరకు ఉక్రెయిన్ అధ్యక్షుడి పాత్రలో నటించి ప్రజల మన్ననలు చూరగొన్నారు. టీవీ సీరియల్ ద్వారా లభించిన ప్రజాభిమానంతో మార్చి 2018లో రాజకీయ పార్టీ పెట్టారు. 2019లో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో నిలబడి ప్రత్యర్థి 'పొరొషెన్కో'ని ఓడించి అధ్యక్షుడిగా ఎన్నికైనారు. అధ్యక్షుడిగా ఎన్నికైన జెలెన్‌స్కీ అవినీతి రహిత పాలన, కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవడం, ఆర్థిక ఆటుపోట్లను అధిగమించడం, ప్రజా ప్రతినిధుల అవినీతిని కట్టడి చేయడంలో సఫలమవుతున్న వేళ, రష్యా యుద్ధభేరితో వణుకుతున్న ఉక్రెయిన్ ప్రజలను మానసికంగా సన్నద్ధం చేయడంలో జెలెన్‌స్కీ అసాధారణ విజయం సాధిస్తున్నారు. రష్యా ధాటికి కకావికలం అవుతున్న ఉక్రెయిన్ భయానక స్థితికి జడవక జెలెన్‌స్కీ చూపుతున్న పోరాట పటిమను చూసి ప్రపంచం నివ్వెర పోవడం, హర్షం వ్యక్తం చేయడం, ప్రస్తుతించడం చూస్తున్నాం. నేడు ప్రపంచ దేశాల దృష్టిలో పుతిన్ దుర్మార్గుడైన విలన్‌గా నిలిసిన వేళ, జెలెన్‌స్కీ మాత్రం యుద్ధ హీరోగా ప్రపంచ మానవాళి అభిమానం పొందుతున్నారు.

పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించిన రష్యా అమానవీయ చర్యను ఖండిస్తున్న అమెరికా నేతృత్వంలోని నాటో దేశాలు సానుభూతి పలుకులు మాత్రమే పలకడం, చేతల్లో వెనకడుగు వేయడంతో ఉక్రెయిన్‌లో అపార ఆస్తి, ప్రాణనష్టం నమోదు కావడం విచారకరం. యూయస్, యూకే, కెనడా, ఫ్రాన్స్, పోలాండ్, నెథర్‌లాండ్, టర్కీ, చెక్ రిపబ్లిక్ లాంటి నాటో దేశాలు తమ వెంట నిలిచి రష్యాకు బుద్ధి చెబుతాయనుకున్న ఉక్రెయిన్ ప్రజలు, సైన్యం ఏకాకిలా యుద్ధాన్ని ప్రతిఘటించే ప్రయత్నాలు చేయడంలో జెలెన్‌స్కీ పాత్ర అద్వితీయమని తెలుస్తున్నది. రష్యా యుద్ధోన్మాది పుతిన్ ముందు ప్రథమ ప్రత్యర్థిగా నిలబడిన జెలెన్‌స్కీ ధైర్యం, సాహసం, ఆత్మ విశ్వాసం కొనియాడదగినదిగా ప్రస్తుతించబడుతున్నది. ఉక్రెయిన్ రాజధాని కేవ్‌తో పాటు పలు నగరాలపై బాంబుల వర్షం కురుస్తున్న వేళ జెలెన్‌స్కీ పారిపోవచ్చని జరిగిన దుష్ప్రచారానికి తెర దించుతూ, నగరవీధుల్లో సైన్యంతో కలిసి నడవడం ఆదర్శ నాయకత్వ లక్షణంగా కొనియాడబడుతున్నది. ప్రపంచ దేశాలు, ముఖ్యంగా నాటో కూటమి దేశాలు రష్యా పట్ల ఆంక్షలు మాత్రమేవిధించినా చేతులు దులుపు కోవడం సరికాదని, రష్యా మానసిక రోగి, యుద్ధోన్మాది పుతిన్‌కు తగిన ధీటైన బుద్ధి చెప్పాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. 'పిల్లిని గదిలో బంధించి కొడితే సింహంలా గర్జించి మీద పడుతుందనే' సామెత నేడు ఉక్రెయిన్‌కు సరిగ్గా సరిపోతున్నది. రష్యాతో చర్చలకు సిద్ధంగా ఉన్నామన్న ఉక్రెయిన్ విన్నపం సఫలమైతే త్వరలో రష్యాతో సంప్రదింపులతో సానుకూల ఫలితాలు రావాలని, యుద్ధానికి చరమగీతం పలకాలని, ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనాలని కోరుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

చమురు దిగుమతి బిల్లు డబుల్.. మార్చి 31 నాటికి 100 బిలియన్ డాలర్లకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జనవరి వరకు 94.3బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు పెట్రోలియం మంత్రిత్వశాఖకు చెందిన పీపీఏసీ వెల్లడించింది. అంతర్జాతీయంగా చమురు ధర పెరగడంతో ఈ ఏడాది జనవరిలో కేంద్రం 11.6బిలియన్ డాలర్లు వెచ్చించింది. గతేడాది జనవరిలో చమురు దిగుమతులకు భారత్ 7.7బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అదేవిధంగా ఫిబ్రవరిలో బ్యారెల్ చమురు ధర 100 డాలర్లు దాటిన నేపథ్యంలో మార్చితో ముగిసే ప్రస్తుత ఆర్థికసంవత్సరం నాటికి ఏడాది మొత్తం బిల్లు 110-115బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ తెలిపింది. కాగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 196.5మిలియన్ టన్నుల క్రూడాయిల్‌కు భారత్ 62.2 బిలియన్ డాలర్లు వెచ్చించింది. అంతకుముందు 2019-20 ఆర్థిక సంవత్సరంలో 227మిలియన్ టన్నుల క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుని 101.4బిలియన్ డాలర్లను చెల్లించింది.

ఈ ఏడాది ఇప్పటికే 175.9మిలియన్ టన్నుల క్రూడాయిల్‌ను భారత్ దిగుమతి చేసుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో అమెరికా-రష్యా మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు రికార్డుస్థాయిలో పెరుగుతున్నాయి. తాజాగాక్రూడ్ ఆయిల్ ధర ఏడేళ్ల గరిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ముడి చమురు ధర వందడాలర్లు దాటింది. 2022 ప్రారంభంతో పోలిస్తే ముడి చమురుధరలు ప్రస్తుతం 23శాతం వరకు పెరిగాయి. అయితే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏవిధమైన మార్పులేదు. 5రాష్ట్రాల ఎన్నికలు అనంతరం పెట్రోధరలు పెరుగుతాయని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు చమురు మార్కెటింగ్ సంస్థలకు సంబంధించిన విషయం అయినప్పటికీ దేశంలోని ప్రధాన కంపెనీలు ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం వంటివి ప్రభుత్వ రంగ సంస్థలుగా ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే ఆ సంస్థలు పెట్రోధరలపై నిర్ణయాలు తీసుకుంటాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నా భారత్‌లో పెంపు లేకుండా కేంద్రం కట్టడి చేస్తుందని మార్కెటింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఏప్రిల్ 2 నుంచి కొత్త జిల్లాల్లో పరిపాలన.. ఉద్యోగుల విభజన ఎప్పుడంటే..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:ఆంధ్రప్రదేశ్ లో కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఏప్రిల్ 2 నుంచి కొత్త జిల్లాల్లో పరిపాలన మొదలు కానుంది. కొత్త జిల్లాల్లో ఇంటిబ్రగేటెడ్ కలెక్టర్ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే, రాష్ట్రపతి ఉత్తర్వుల తర్వాతే ఉద్యోగుల విభజన జరగనుంది. కొత్త జిల్లాలపై అభ్యంతరాలను మార్చి 3 వరకు స్వీకరిస్తామని ఏపీ ప్లానింగ్ సెక్రటరీ విజయకుమార్ స్పష్టంచేశారు.

ఏపీలో పార్లమెంటు నియోజకవర్గాల ప్రాతిపదికన 26 జిల్లాలను ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అరకు నియోజకవర్గం విస్తీర్ణం దృష్ట్యా రెండు జిల్లాలుగా విడిపోనుంది. ఏప్రిల్ 2నాటికి కొత్త జిల్లాల నుంచి పాలన సాగలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే జిల్లాలపై అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుండగా.. మరోవైపు కొత్త కలెక్టరేట్లు, ఏస్పీ కార్యాలయాలు, ఇతర ఆఫీసుల నిర్మాణానికి స్థలాల ఎంపికకు కసరత్తు జరుగుతోంది. జిల్లాల పునర్వవస్థీకరణలో భాగంగా ఉద్యోగుల కేటాయింపు, పోస్టుల విభజనకు సంబంధించి మార్గదర్శకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. కొత్త జిల్లాల్లో ఈ కేటాయింపులకు సంబంధించి ఇప్పటికే ఉద్యోగులకు ఆప్షన్ ఫార్మ్ లను జారీ చేసిన ప్రభుత్వం.. సీఎస్ నేతృత్వంలోని రాష్ట్రస్థాయి కమిటీ వీటిని పరిశీలించి నిర్ణయం తీసుకోనుంది. ఏప్రిల్ 2 ఉగాది నాటి నుంచి కొత్త జిల్లాల్లోని పునర్వవస్థీకరించిన ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ డివిజన్లు పనిచేయడం ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఏప్రిల్ 2 తేదీని జిల్లాల పునర్వవస్థీకరణకు సంబంధించి అప్పాయింటెడ్ డే గా పేర్కొంటూ ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.

రుద్రవరంలో 2బోర్లు ఏర్పాటుకు భూమిపూజ

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28:(నేటినిజం ప్రతినిధి):రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీ లో మండల పరిషత్ నిధుల నుండి గ్రామ ఎంపీటీసీ సువర్ణ స్వామి రెండు బోర్లు మంజూరు చేయించడం జరిగింది.సోమవారం గ్రామంలోని రోడ్ నెంబర్ 5 లో అలాగే రోడ్ నెంబర్ 12 లో బోర్లు ఏర్పాటుకు కొబ్బరి కాయలు కొట్టి భూమిపూజ చేశారు ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి ఉరడి రామ్ రెడ్డి ఎంపీపీ బుర్ర వజ్రమ్మ బాబు గారు జెడ్ పి టి.సి ల రవి ఎంపీడీవో ఉప సర్పంచ్ తాడెం శ్రీనివాస్ మరియు వార్డ్ మెంబర్ తునికి నరసయ్య తునికి కనకరాజు కట్ట లావణ్య తిరుపతి పావని కనకయ్య అంజలి దేవయ్య మాజీ సర్పంచ్ పిల్లి రేణుక కనకయ్య పార్వతి రామచంద్రం డైరెక్టర్లు గోనె భాస్కర్ కట్టఎల్లయ్య వంకాయల రాజశేఖర ఊర డి కిషన్ రెడ్డి కార్యదర్శి దిలీప్ రెడ్డి గారు ప్రజా ప్రతినిధులు కుల పెద్ద మనుషులు కత్తి కనకయ్య పశ్శిమ ట్ల శ్రీనివాస్ పార్వతి భూమేష తాడెం లచ్చయ్య మల్లేశం ఎర్ర గోకుల రమేష్ ప్రసాద్ కూతురు బక్కయ్య ఊర డి శ్రీనివాస్ తిరుపతి దేవరాజు శ్రీనివాస్ తిరుపతి పాల్గొన్నారు .

ద్వైవార్షిక బహుపాక్షిక నౌకాదళ వ్యాయామం, మిలాన్ 22 ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:ద్వైవార్షిక బహుపాక్షిక నౌకాదళ వ్యాయామం, మిలాన్ 22 ప్రారంభోత్సవం విశాఖపట్నం నావల్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయ రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జలసేన అధిపతి, అడ్మిరల్ ఆర్ హరి కుమార్, వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లు, నేవీ చీఫ్‌లు, పాల్గొనే దేశాల ఆహుతులు, నౌకల కమాండింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మిలన్ విన్యాసం ప్రత్యేక చలనచిత్రాన్ని ముఖ్య అతిథి విడుదల చేశారు.మిలన్ పదకొండవ వేడుకను తొలిసారిగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ నిర్వహిస్తోంది. అన్ని మునుపటి వేడుకలు అండమాన్, నికోబార్ ట్రై-సర్వీస్ కమాండ్ ఆధ్వర్యంలో పోర్ట్ బ్లెయిర్‌లో జరిగాయి. స్నేహపూర్వక విదేశీ దేశాల భాగస్వామ్యంలో 13 నౌకలు, 39 ప్రతినిధి బృందాలు ఒక మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నాయి. ఈ పెద్ద సమూహం మిలన్ అనే పదానికి ప్రాముఖ్యతను శక్తిని కలిగించింది.మిలన్ సారూప్యత కలిగిన నౌకాదళాల మధ్య "సహస్యం, సమన్వయం, సహకారం"ని ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది. నౌకాశ్రయంలో వృత్తిపరమైన పరస్పర చర్యలతో పాటు అనుభవాన్ని పంచుకోవడం సముద్రంలో బహుపాక్షిక కార్యకలాపాలతో సహా పరస్పర చర్యలను మెరుగుపరచడం ద్వారా ఇది సాధ్యమవుతుంది. మిలన్ హార్బర్ దశ 28 ఫిబ్రవరి 2022న ముగుస్తుంది, ఆ తర్వాత సముద్ర దశ 01 మార్చి నుండి 04 మార్చి 22 వరకు కొనసాగుతుంది.

మిలన్ వేడుకలు అన్నిటిలో ఈ వేడుక మునుపటి అన్నింటి కంటే పెద్దది సంక్లిష్టమైనది, ఇది సముద్ర ఉపరితలంపై బాధ్యతాయుతమైన విశ్వసనీయ భాగస్వామిగా భారతదేశం పెరుగుతున్న స్థితిని ప్రతిబింబిస్తుంది, ఇది సముద్ర భద్రతకు భారత నౌకాదళ నిబద్ధతను నొక్కి చెబుతుంది.

మిలన్ లక్ష్యాలు గౌరవనీయులైన ప్రధానమంత్రి - ఈ ప్రాంతంలోని అందరికీ భద్రత ?అభివృద్ధి అనే 'సాగర్' దార్శనికతతో సమలేఖనం అయ్యాయి. మిలాన్ 22 ప్రదర్శన సహకారం ద్వారా శాంతి, శ్రేయస్సును సాధించడానికి ప్రాంతీయ సమ్మేళనాన్ని స్థాపించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

హార్బర్ దశలో భాగంగా, తరంగ్ నావల్ ఇన్‌స్టిట్యూట్‌లో మిలన్ గ్రామం ఏర్పాటు చేశారు. ఈ గ్రామం సందర్శకులకు భారతీయ సంస్కృతి సంగ్రహావలోకనం అందిస్తుంది, భారతీయ హస్తకళలు, వంటకాలు కళలను ప్రదర్శిస్తుంది, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి. ఈ గ్రామం పాల్గొనే నావికుల మధ్య సామాజిక పరస్పర సహానుభూతి సాంస్కృతిక మార్పిడికీ వేదికను అందిస్తుంది.

ఈశాన్య రాష్ట్రాల్లో 'జల్-జీవన్-మిషన్' మరియు 'స్వచ్ఛ-భారత్-మిషన్ (గ్రామీణ్)' అమలుపై దృష్టి సారించేందుకే - ఈ ప్రాంతీయ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:అస్సాంలోని గౌహతి లో, 2022 ఫిబ్రవరి, 28వ తేదీన జరిగే, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ప్రజారోగ్య ఇంజనీరింగు శాఖ (పి.హెచ్.ఈ.డి); గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖల మంత్రుల ప్రాంతీయ సదస్సు కు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్, అధ్యక్షత వహిస్తారు. "జల్-జీవన్-మిషన్" మరియు ''స్వచ్ఛ-భారత్-మిషన్ (గ్రామీణ్)'' అమలుకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ఈ ప్రాంతీయ సదస్సు దృష్టి సారిస్తుంది.

ఈ సమావేశాన్ని క్రింది లింక్ ని "క్లిక్లో" చేసి చూడవచ్చు: ప్టబిబిజూబ:// ఎనీబీబీ.ఎవ/ఔ2చినీ8ఖిఒం6తీం

"2022 కేంద్ర బడ్జెట్ అనంతరం - ఏ పౌరుడు వెనుకబడకుండా...' అనే ఇతివృత్తంతో, 2022 ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించిన వెబినార్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్ ను తప్పనిసరిగా రూపొందించడం ద్వారా రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు నిర్ణీత కాల వ్యవధిలో లక్ష్యాన్ని సాధించే అవకాశం ఉంటుంది. ఈశాన్య సరిహద్దు రాష్ట్రాలు, కొండ ప్రాంతాలు, ఆకాంక్ష జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వాలి'' అన్న మార్గదర్శకాలకు అనుగుణంగా, కేంద్ర మంత్రి ఈశాన్య రాష్ట్రాల కోసం రోడ్‌మ్యాప్‌ను రూపొందించనున్నారు.

కష్టతరమైన భూభాగం, భారీ వర్షాలు, హిమపాతం, నిర్మాణ సామగ్రి యొక్క అస్థిర సరఫరా వంటి పరిస్థితులు ఈశాన్య సరిహద్దు ప్రాంతాల్లో ఈ పథకం పనుల పురోగతిని బాగా ప్రభావితం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ప్రజారోగ్యం, శ్రేయస్సు పట్ల నిబద్ధతకు అనుగుణంగా, జె.జె.ఎం. కోసం కేంద్ర బడ్జెట్ కేటాయింపు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 45,000 కోట్ల రూపాయల నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరంలో 60,000 కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. కాగా, ఎస్.బి.ఎం(జి) కోసం 2022-23 బడ్జెట్ లో 7,192 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

"హర్-ఘర్-జల్" అనేది రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో అమలు చేయబడుతున్న భారత ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమం, ఈ కార్యక్రమం క్రింద, 2024 నాటికి దేశంలోని ప్రతి గ్రామీణ ఇంటికీ కుళాయి నీటి కనెక్షన్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. కాగా, 2022 నాటికి ''హర్-ఘర్-జల్'' సాధించాలని, మణిపూర్, మేఘాలయ, సిక్కిం రాష్ట్రాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. అదేవిధంగా, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, త్రిపుర, నాగాలాండ్ 2023 గడువుగ నిర్దేశించుకోగా, 2024 లో లక్ష్యాన్ని చేరుకోవాలని అస్సాం లక్ష్యంగా పెట్టుకుంది. ''స్వచ్ఛ-భారత్-మిషన్-గ్రామీణ్ (ఎస్.బి.ఎం-జి)" అనేది జలశక్తి మంత్రిత్వ శాఖ ద్వారా అమలౌతున్న మరొక ప్రధాన కార్యక్రమం. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు 2019 అక్టోబర్, 2వ తేదీ నాటికి బహిరంగ మలవిసర్జన రహిత స్థితి ని సాధించాయి. భారతదేశం లోని గ్రామాలు తమను తాము ఓ.డి.ఎఫ్. గా ప్రకటించుకున్నాయి. ఈ కార్యక్రమం రెండవ దశలో, ఎస్.బి.ఎం-జి. ఒ.డి.ఎఫ్. స్థిరత్వం పైన, అదేవిధంగా 2024-25 నాటికి అన్ని గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను సాధించడం అంటే, గ్రామాలను ఓ.డి.ఎఫ్. ప్లస్ గా మార్చడంపైనా దృష్టి సారిస్తోంది. ఈ రెండు కార్యక్రమాల అమలుకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించే విధంగా ఈ సదస్సులో చర్చించవలసిన అంశాలను డి.డి.డబ్ల్యూ.ఎస్. కార్యదర్శి, శ్రీమతి. విని మహాజన్, రూపొందిస్తారు.

2019 ఆగస్టు, 15 వ తేదీన "జల్-జీవన్-మిషన్" ప్రకటించినప్పటి నుంచి, దేశవ్యాప్తంగా గణనీయమైన పురోగతి సాధించబడింది. ఈ రోజు వరకు 9 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్ లు అందించడం జరిగింది. కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో అంతరాయాలు, లాక్-డౌన్ లు ఉన్నప్పటికీ, ఈ రోజు దేశంలోని 100 కంటే ఎక్కువ జిల్లాలు "హర్-ఘర్-జల్" గా మారాయి.

ఈశాన్య ప్రాంతంలో మొత్తం 43,668 గ్రామాలు ఉండగా, వాటిలో 6,798 గ్రామాలు "హర్-ఘర్-జల్" గా మారాయి. ఈ కార్యక్రమం కింద ఇంతవరకు, 30,196 గ్రామ స్థాయి నీరు, పారిశుద్ధ్య కమిటీ లు (వి.డబ్ల్యూ.ఎస్.సి.లు) ఏర్పాటయ్యాయి. 31,811 గ్రామ కార్యాచరణ ప్రణాళికలను (వి.ఏ.పి. లు) అభివృద్ధి చేయడం జరిగింది. ఈశాన్య రాష్ట్రాలు ఏర్పాటు చేసిన 197 అమలు సహాయ సంస్థలు (ఐ.ఎస్.ఏ.లు) అవగాహన కల్పన, కమ్యూనిటీ సమీకరణ, గ్రామ సమాజాల హ్యాండ్ హోల్డింగ్ మొదలైన వాటి కోసం నిమగ్నమై ఉన్నాయి. ఈ ప్రాంతంలో 14 ఆకాంక్ష జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాల్లో 18.79 లక్షల కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్లు అందించడం జరిగింది. ఈ ప్రాంతంలో ఉన్న మొత్తం 68,936 అంగన్ వాడీ కేంద్రాల్లో, 35,944 (52 శాతం) అంగన్ వాడీ కేంద్రాలు కుళాయి నీటి కనెక్షన్ ను కలిగి ఉన్నాయి. ఈశాన్య ప్రాంతంలో మొత్తం 71,814 పాఠశాలలు ఉండగా, వాటిలో ఇప్పటివరకు 48,724 (68 శాతం) పాఠశాలల్లో త్రాగడానికి, మధ్యాహ్న భోజనం వండడానికి, చేతులు కడుక్కోవడానికి,మరుగుదొడ్లలో వాడుకోవడానికి కుళాయిల ద్వారా నీటి సరఫరా అందుబాటులో ఉంది.

అదేవిధంగా, 'హర్-ఘర్-జల్' కార్యక్రమం కింద మిగిలిన గ్రామాల్లో కూడా నీటి సరఫరా మౌలిక సదుపాయాల కోసం ప్రణాళిక రూపొందించడం జరిగింది. స్థానిక గ్రామీణ యువకులకు తాపీ మేస్త్రీ, ప్లంబర్, పంప్ ఆపరేటర్, ఫిట్టర్, టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్ మొదలైన వృత్తుల్లో గ్రామీణ నీటి పథకాల నిర్మాణం, మరమ్మత్తు, నిర్వహణ కార్యకలాపాలలో నైపుణ్యాన్ని పెంచడం లక్ష్యంగా ''జల్-జీవన్-మిషన్'' పథకం అమలవుతోంది. ఈ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం తో పాటు, జీవనోపాధి కోసం గ్రామాల నుండి ప్రజల వలసలను కూడా అరికడుతుంది.

'సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్'' అనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను అనుసరించి, 100 జిల్లాలు; 1150 బ్లాకులు; 67,071 గ్రామ పంచాయతీలు; 1,38,655 గ్రామాలు 'హర్-ఘర్-జల్' గా మారాయి. మూడు రాష్ట్రాలు - గోవా, తెలంగాణ, హర్యానా తో పాటు మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు - అండమాన్, నికోబార్ దీవులు; డి. డ ఎన్. హవేలీ, డామన్, దయ్యూ; పుదుచ్చేరి 100 శాతం కుళాయిల ద్వారా నీటి సరఫరా సౌకర్యాన్ని అందిస్తున్నాయి. త్వరలో వంద శాతం ఈ సౌకర్యాన్ని అందించడానికి, ఇతర రాష్ట్రాలు వేగంగా కృషి చేస్తున్నాయి. వీటిలో పంజాబ్ 99 శాతం; హిమాచల్ ప్రదేశ్ 93 శాతం; గుజరాత్ 92 శాతం; బీహార్ 90 శాతం లక్ష్యాన్ని సాధించాయి. ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా నీటి సరఫరా సౌకర్యం కల్పించడానికి, ఈ రాష్ట్రాలన్నీ, 2022 ను గడువుగా నిర్ణయించాయి.

ఎస్.బి.ఎం(జి) కింద, పారిశుద్ధ్యానికి సంబంధించి, ఈశాన్య రాష్ట్రాలు, మంచి చర్యలు చేపట్టాయి. ఓ.డి.ఎఫ్. స్థాయి సాధించడం వల్ల ప్రజలకు గణనీయమైన ఆరోగ్య లాభాలు లభించాయి. కొత్త గృహాల కోసం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడానికి; అదేవిధంగా, సంచార ప్రజలతో పాటు గృహాలలో మరుగుదొడ్ల ఏర్పాటు చేసుకోడానికి స్థలం లేని ప్రజల కోసం కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు నిర్మించడానికి; ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ తో నహా, వాడుక నీటి పునర్వినియోగ నిర్వహణ; ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలకు, ఎస్.బి.ఎం(జి) కింద అందుబాటులో ఉన్న వనరులు మద్దతుగా ఉపయోగించబడుతున్నాయి. ఒక సారి వినియోగించి పారవేసే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించడానికి, పారిశుధ్య వ్యర్థాలను సురక్షితంగా పారవేయడానికి కూడా ఎస్.బి.ఎం(జి), కృషి చేస్తోంది. ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణను సాధించడం ద్వారా ప్రజలు స్థిరమైన ఆరోగ్యం మరియు పరిశుభ్రత ప్రయోజనాలను సాధించగలుగుతారు.

జడ్పీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రులు

రంగారెడ్డి, ఫిబ్రవరి 28:వికారాబాద్ జిల్లా జ

ట్రావెల్స్ బస్సులో అర కిలో బంగారం.. 57 వజ్రాలు పట్టివేత

అమరావతి, ఫిబ్రవరి 28:కర్నూల్ పట్టణ శివారులోని పంచాలింగాల అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద భారీగా బంగారం పట్టుబడింది. సోమవారం తెల్లవారజామున పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళుతున్న ఓ ప్రవేటు ట్రావెల్ బస్సులో తనిఖీ చేయగా అందులో రాజస్థాన్ కు చెందిన ఓ వ్యక్తి బ్యాగులో సుమారు 840 గ్రాముల బరువు గల బంగారు ఆభరణాలు, 57 వజ్రాలను సెబ్ పోలీసులు గుర్తించారు. వీటి విలువ ప్రస్తుతం మార్కెట్లో 39,28 లక్షల విలువ చేస్తుందని సెబ్ సిఐ మంజుల వెల్లడించారు. నగలు, వజ్రాలకు సంబంధించిన పత్రాలు లేకపోవడంలో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఆన్‌లైన్ ద్వారానే పెండింగ్ చలాన్లు చెల్లించాలి..

హైదరాబాద్, ఫిబ్రవరి 28: ఆన్‌లైన్ ద్వారానే పెండింగ్ చలాన్లు చెల్లించాలని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ-చలాన్ ద్వారా అన్ని పెండింగ్ చలాన్లు చెల్లించొచ్చు అని ఆయన తెలిపారు. పెండింగ్ చలాన్ల చెల్లింపునకు ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే వంటి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు అని సూచించారు. లేదా మీ సేవ, ఈ సేవలో కూడా చెల్లించొచ్చని పేర్కొన్నారు. రేపట్నుంచి మార్చి 30వ తేదీ వరకు ట్రాఫిక్ చలాన్ల రాయితీ అమల్లో ఉంటుందన్నారు.

ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లపై 75శాతం మాఫీ చేయగా.. 25శాతం చెల్లిస్తే సరిపోతుంది. ఆర్టీసీ బస్‌లకు 70శాతం, లైట్ మోటార్ వేహికిల్, హెవీ మోటార్ వాహనాలకు 50శాతం, తోపుడు బండ్లకు 75శాతం, నో మాస్క్ కేసుల్లో రూ.900 వరకు మాఫీ చేస్తున్నట్లు పేర్కొంది. గత రెండు సంవత్సరాలు కొవిడ్ పరిస్థితుల నేపథ్యంలో జనం ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసిందే. ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతున్న నేపథ్యంలో పోలీసుశాఖ పెండింగ్ చలాన్లపై రాయితీని ప్రకటించింది.

మార్చి 4 నుంచి యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలు

యాదాద్రి, ఫిబ్రవరి 28:: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు మార్చి 4వ తేదీన ప్రారంభం కానున్నాయి. మార్చి 14 వరకు 11 రోజుల పాటు నవాహ్నిక దీక్షతో పాంచరాత్ర ఆగమ సిద్ధాంతానుసారముగా, భగవద్రామానుజ సాంప్రదాయ సిద్ధముగా బ్రహ్మోత్సవములు నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో ఎన్ గీత తెలిపారు.

స్వామి బాలాలయం నందు 4వ తేదీన ఉదయం 10 గంటలకు విష్వక్సేన ఆరాధన, స్వస్తివాచనము, రక్షాబంధనంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 14న ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం, రాత్రి 9 గంటలకు శృంగార డోలోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

మార్చి 11న ఉదయం 11 గంటలకు బాలాలయములో నిర్వహించే శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపు, టీటీడీ తరపున, పోచంపల్లి చేనేత సంఘం తరపున శ్రీ స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈ వేడుకలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొనే అవకాశం ఉంది.

నర్సాబాయి కుంట పార్కు అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 28: పార్కుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు.సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. మూడు కాలనీలకు ఆనుకొని ఉన్న నర్సాబాయి కుంటలో మురుగు సమస్య లేకుండా పార్కు చేయాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేను కోరారు.

కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ..నర్సాబాయి కుంటలో ఉన్న మురుగు నీటి సమస్య సత్వరమే పరిష్కరించి పార్కుకు కావలసిన ఎస్టిమేషన్ వేయాలని ఎరిగేషన్ , జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

నర్సాబాయి కుంటలో శ్మశాన వాటిక వరకు ప్రహారీ గోడ నిర్మించి మిగత స్థలంలో మురుగు నీరు నిలువకుండా నర్సాబాయి కుంట పార్కుగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.సీసీ రోడ్లు ,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని జలమండలి ,జీహెచ్ఎంసీ అధికారులకు కోరారు.

మహిళలకోసం మహిళ బిల్డింగ్ నిర్మించాలని ఎమ్మెల్యేకు కాలనీ పోదుపు సంఘాల గ్రూపు సభ్యులు ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. మహిళ బిల్డింగ్ స్థలం ఉండడంతో ఎస్టిమేషన్ వేయాలని సర్కిల్ ఈఈకి చెప్పారు. కాలనీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఎమ్మెల్యే కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల తహశీల్దార్ చంద్రశేఖర్ గౌడ్ ,ఆర్ఐ సారిక,సర్కిల్ ఈఈ నరేందర్ గౌడ్ ,ఏఈ బల్వంత్ రెడ్డి,జలమండలి జీఎం చంద్రశేఖర్ ,డీజీయం అబ్దుల్ సత్తార్ ,మాజీ కౌన్సిలర్ వెంకటేష్,డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్ ,రఘుయాదవ్ ,ఏర్వ సత్యనారాయణ,గద్దె క్రిష్ణ,పగిడిమరి సూర్యనారాయణ,వెల్చేర్ అసోసియోషన్ సెక్రటరి మామిడి శెట్టి శ్రీనివాస్,కోటశ్యామ్ ,సిరందాస్ నరేందర్ ,పూల పద్మమ్మ ,మహిళ సంఘం అధ్యక్షురాలు

వెదురు పరిశ్రమకు అధిక లాభదాయకత చేకూర్చేందుకు వెదురు బొగ్గుపై "ఎగుమతి నిషేధం" ఎత్తివేత్త

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసీ) ముడి వెదురు అవసరమైన వినియోగం మరియు వెదురు పరిశ్రమలో అధిక లాభదాయకత కోసం వెదురు బొగ్గుపై "ఎగుమతి నిషేధాన్ని" ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరింది. భారతీయ వెదురు పరిశ్రమ నేడు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటి..వెదురును తగినంతగా ఉపయోగించకపోవడం వల్ల చాలా ఎక్కువ ఇన్‌పుట్ ఖర్చు. ఏది ఏమైనప్పటికీ, వెదురు బొగ్గును ఎగుమతి చేయడం వలన వెదురు వ్యర్థాలను పూర్తిగా వినియోగించేలా చేస్తుంది మరియు తద్వారా వెదురు వ్యాపారం మరింత లాభదాయకంగా మారుతుంది.

కెవిఐసీ చైర్మన్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా వెదురు పరిశ్రమకు ప్రయోజనం చేకూర్చేందుకు వెదురు బొగ్గుపై ఎగుమతి పరిమితిని ఎత్తివేయాలని కోరుతూ కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు.

భారతదేశంలో వెదురును ఎక్కువగా అగర్బత్తి తయారీలో ఉపయోగిస్తారు. ఇందులో గరిష్టంగా 16% అంటే వెదురు పై పొరలను వెదురు కర్రల తయారీకి ఉపయోగిస్తారు. మిగిలిన 84% వెదురు పూర్తిగా వ్యర్థం. అగర్బత్తి మరియు వెదురు క్రాఫ్ట్ పరిశ్రమలలో ఉత్పత్తి చేయబడిన వెదురు వ్యర్థాలు వాణిజ్యపరంగా ఉపయోగించబడటం లేదు, ఫలితంగా వెదురు సగటు ధర ఎంటీకి రూ. 4,000 నుండి రూ. 5,000 వరకూ ఉండగా, గుండ్రని వెదురు కర్రల కోసం వెదురు ఇన్‌పుట్ ఖర్చు ఎంటీకి రూ. 25,000 నుండి రూ. 40,000 వరకు ఉంటుంది. దీనితో పోల్చితే, చైనాలో వెదురు ధర ఎంటీకి రూ. 8,000 నుండి రూ. 10,000 వరకు ఉంది. అలాగే 100% వ్యర్థాల వినియోగం కారణంగా వాటి ఇన్‌పుట్ ధర ఎంటీకి రూ. 12,000 నుండి రూ. 15,000 వరకూ ఉంటోంది.

కెవిఐసీ చైర్మన్ శ్రీ సక్సేనా మాట్లాడుతూ వెదురు వ్యర్థాలను "బాంబూ చార్‌కోల్" తయారు చేయడం ద్వారా ఉత్తమంగా ఉపయోగించుకోవచ్చని అయితే దేశీయ మార్కెట్‌లో ఇది చాలా పరిమితమైన వినియోగాన్ని కలిగి ఉంది, అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి విపరీతమైన డిమాండ్ ఉంది. అయితే, భారతీయ వెదురు పరిశ్రమ దాని "ఎగుమతి నిషేధం" కారణంగా అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోతోంది. పరిశ్రమ యొక్క పదేపదే అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని, వెదురు బొగ్గుపై ఎగుమతి పరిమితిని ఎత్తివేయడాన్ని పరిగణించాలని కెవిఐసీ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఇది పరిశ్రమ భారీ ప్రపంచ డిమాండ్‌ను ఉపయోగించుకోవడమే కాకుండా వెదురు వ్యర్థాలను సక్రమంగా వినియోగించడం ద్వారా ఇప్పటికే ఉన్న కెవిఐసి యూనిట్ల లాభదాయకతను పెంపొందిస్తుందని, తద్వారా "వేస్ట్ టు వెల్త్" అనే ప్రధానమంత్రి దృష్టికి దోహదపడుతుందని ఆయన అన్నారు.

ముఖ్యంగా, వెదురు బొగ్గు యొక్క ప్రపంచ దిగుమతి డిమాండ్ యూఎస్‌డీ 1.5 నుండి 2 బిలియన్ల పరిధిలో ఉంది మరియు ఇటీవలి సంవత్సరాలలో 6% చొప్పున పెరుగుతోంది. బార్బెక్యూ కోసం వెదురు బొగ్గు అంతర్జాతీయ మార్కెట్‌లో టన్ను దాదాపు రూ.21,000 నుంచి రూ.25,000 వరకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా ఇది నేల పోషణకు మరియు యాక్టివేటెడ్ చార్‌కోల్ తయారీకి ముడి పదార్థంగా కూడా ఉపయోగించబడుతుంది. యూఎస్ఏ, జపాన్, కొరియా, బెల్జియం, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ మరియు యూకే వంటి దేశాలలో పెరుగుతున్న దిగుమతి డిమాండ్ కారణంగా అతితక్కువ దిగుమతి సుంకం ఉంది.

హెచ్ఎస్ కోడ్ 141100 కింద వెదురు ఉత్పత్తులకు ఎగుమతి విధానంలో సవరణ 2017లో చేయబడింది, దీనిలో అన్ని వెదురు ఉత్పత్తులు ఎగుమతులు ఓజీఎల్ కేటగిరీలో ఉంచబడ్డాయి మరియు ఎగుమతులకు "ఉచితం" అని పేర్కొనడం సముచితం. అయినప్పటికీ వెదురు బొగ్గు, వెదురు పల్ప్ మరియు ప్రాసెస్ చేయని రెమ్మల ఎగుమతులు ఇప్పటికీ నిషేధిత కేటగిరీ కింద ఉంచబడ్డాయి.

అంతకుముందు వెదురు ఆధారిత పరిశ్రమలలో, ముఖ్యంగా అగర్బత్తి పరిశ్రమలో మరింత ఉపాధిని సృష్టించడానికి కెవిఐసీ 2019లో వియత్నాం మరియు చైనా నుండి భారీగా దిగుమతి అయ్యే గుండ్రని వెదురు కర్రలపై దిగుమతి సుంకం కోసం ముడి అగర్బత్తిని దిగుమతి చేసుకోవడంలో విధాన మార్పుల కోసం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. తదనంతరం, సెప్టెంబర్ 2019లో వాణిజ్య మంత్రిత్వ శాఖ ముడి అగర్బత్తి దిగుమతిని "పరిమితం చేసింది" మరియు జూన్ 2020లో ఆర్థిక మంత్రిత్వ శాఖ రౌండ్ వెదురు కర్రలపై దిగుమతి సుంకాన్ని పెంచింది.

విధాన మార్పుల ప్రభావంగా భారతదేశంలోని అగర్బత్తి మరియు వెదురు-క్రాఫ్ట్ పరిశ్రమలు వందలాది మూసివేసిన యూనిట్ల పునరుద్ధరణకు సాక్ష్యమిచ్చాయి. విధాన మార్పుల తర్వాత కెవిఐసీ తన ఫ్లాగ్‌షిప్ ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పిఎంఈజీపీ) కింద 1658 కొత్త అగర్బత్తి తయారీ యూనిట్లను ఏర్పాటు చేసింది. అదేవిధంగా, దేశవ్యాప్తంగా 1121 కొత్త వెదురు చేతిపనుల సంబంధిత యూనిట్లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఇది వెదురు వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఉపాధిని కూడా సృష్టించింది.

రామలింగస్వామి రీ ఎంట్రీ ఫెలోషిప్ సదస్సును కూడా ప్రారంభించిన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:కేంద్ర విదేశాంగ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ అండ్ టెక్నాలజీ; స్టేట్ మినిస్టర్ (ఇండిపెండెంట్ ఛార్జ్) ఎర్త్ సైన్సెస్; ఎంఓఎస్ పిఎంఓ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణు శక్తి మరియు అంతరిక్షం, డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, విదేశాలనుంచి తిరిగి స్వదేశం రావాలనుకుంటున్న అనేక మంది భారతీయ సంతతికి చెందిన శాస్త్రవేత్తలతో ఒక విధమైన రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ ను భారత్ నేడు చూస్తోందని, ఈ ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సృష్టించిన సానుకూల పరిస్థితుల వ్యవస్థకు చెందుతుందని కేంద్ర సైన్స్, టెక్నాలజీ సహాయ (స్వతంత్ర హోదా) మంత్రి, ఎర్త్ సైన్సెస్ సహాయ (స్వతంత్ర హోదా) మంత్రి , పిఎంఓ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణు శక్తి అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

హర్యానాలోని ఫరీదాబాద్ లో రీజనల్ సెంటర్ ఆఫ్ బయోటెక్నాలజీలో బయోటెక్నాలజీ విభాగం 36వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడారు.

సైన్స్ నిర్వహణను సులభతరం చేయడానికి కొత్త మార్గదర్శకాలను ; "తక్కువ ప్రభుత్వం - ఎక్కువ పాలన" దిశగా; ఇంకా రామలింగస్వామి రీ ఎంట్రీ ఫెలోషిప్ డైరెక్టరీ నీ మంత్రి విడుదల చేశారు. రామలింగస్వామి రీ ఎంట్రీ ఫెలోషిప్ సదస్సును కూడాప్రారంభించారు. రామలింగస్వామి రీ ఎంట్రీ ఫెలోషిప్ అనేది బయోటెక్నాలజీ డిపార్ట్ మెంట్ ప్రతిష్టాత్మక పథకం, విదేశాల్లో పనిచేస్తున్న భారతీయ శాస్త్రవేత్తలను తిరిగి తీసుకురావాలనే లక్ష్యంతో 2006-07లో దీనిని ప్రారంభించారు.

36వ ఫౌండేషన్ డే సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ బయోటెక్నాలజీ డిపార్ట్ మెంట్ ను అభినందించారు. గత 36 సంవత్సరాలుగా డిబిటి దేశవ్యాప్తంగా బయోటెక్నాలజీ పరిశోధన , అభివృద్ధి, విద్య ఆవిష్కరణలపై ప్రభావం చూపిందని ఆయన చెప్పారు.

బయోటెక్నాలజీ విభాగం (డిబిటి) తన శక్తియుక్తులు ఏమిటో ప్రపంచానికి చూపడానికి కోవిడ్ ను అవకాశంగా ఉపయోగించుకుందని మంత్రి అన్నారు. బయోటెక్నాలజీకి సంబంధించిన అన్ని అంశాల అభివృద్ధికి ఈ శాఖ దోహదపడిందని, బయోటెక్నాలజీలో ఉత్తమమైనది ఇంకా రాలేదని ఆయన అన్నారు.

ప్రాథమిక, ప్రారంభ , ఆలస్య అనువాద పరిశోధన , వ్యవస్థాపకత్వాన్ని సులభతరం చేయడానికి బలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ద్వారా బయోటెక్నాలజీని ప్రోత్సహించడం పెంపొందించే లక్ష్యాన్ని డిబిటి కలిగి ఉందని, బయోటెక్నాలజీ కి సంబంధించిన అన్ని రంగాలలో విధానాలు, మార్గదర్శకాలను రూపొందించడం కూడా దీని బాధ్యత అని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. ప్రొడక్ట్ డెవలప్ మెంట్ కు, మానవ వనరులు , మౌలిక సదుపాయాలు రెండింటిలోనూ సామర్థ్యాల పెంపునకు, జాతీయ, అంతర్జాతీయ భాగస్వామ్యాల ఏర్పాటుకు దారితీసే పరిశోధన, సృజనాత్మకత , టెక్నాలజీని ప్రోత్సహించడం ద్వారా ఇది సాధ్యమవుతోంది.

డిబిటి దేశవ్యాప్తంగా 15 థీమ్ ఆధారిత స్వయంప్రతిపత్తి సంస్థలను కూడా ఏర్పాటు చేసిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీ లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ జెనెటిక్ ఇంజనీరింగ్ అండ్ బయోటెక్నాలజీ అనే ఒక అంతర్జాతీయ ఆ సంస్థ, బి ఐ బి సి ఓ ఎల్, బి ఐ ఆర్ ఎ సి అనే రెండు ప్రభుత్వ రంగ సంస్థలను కూడా బయోలాజికల్స్ తయారీ స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ ను పెంపొందించడానికి ఏర్పాటు చేసింది.

కోవిడ్-19 మహమ్మారి తీవ్రత ను తగ్గించే దిశగా డిబిటి నిర్వహించిన ప్రశంసనీయమైన పాత్రను కూడా కేంద్ర మంత్రి వివరించారు ముఖ్యంగా మిషన్ కోవిడ్ సురక్షా కింద, కోవిడ్-19 కివ్యతిరేకంగా వ్యాక్సిన్ల అభివృద్ధి దిశగా డిబిటి కీలక పాత్ర పోషించింది.

భారతదేశంలో బయోటెక్నాలజీ రంగం గత మూడు దశాబ్దాలుగా అభివృద్ధి చెందిందని, ఆరోగ్యం, వ్యవసాయం మొదలైన వివిధ రంగాలలో గణనీయమైన సహకారం అందించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.ప్రభుత్వ ,ప్రైవేమరియుట్ రంగం నుండి అపారమైన మద్దతు లభించడం వల్ల, బయోటెక్నాలజీ రంగం వేగవంతమైన వృద్ధిని చూసింది. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోని టాప్ 12 బయోటెక్నాలజీ గమ్యస్థానాలలో రేటింగ్ పొందుతోంది.

ఈ సందర్భంగా మౌంట్ ఎవరెస్ట్ ను రెండుసార్లు అధిరోహించిన మొదటి మహిళ పద్మ సంతోష్ యాదవ్ డిబిటి ఫౌండేషన్ డే ప్రసంగం చేశారు. పర్వతారోహణలో అనుభవాలను,సవాళ్లను ఆమె శాస్త్రవేత్తలు , తోటివారితో పంచుకున్నారు.

'గతిశక్తి' దృష్టి కోణంపై బడ్జెటు అనంతర వెబినార్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:గతిశక్తి యొక్క దృష్టి కోణం మరియు కేంద్ర బడ్జెటు 2022 తో దానికి ఉన్న ఏకరూపత అనే అంశాల పై ఏర్పాటైన ఒక వెబినార్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న ప్రసంగించారు. ప్రధాన మంత్రి ప్రసంగించిన బడ్జెటు అనంతర వెబినార్ ల పరంపర లో ఇది ఆరో వెబినార్.

ఈ సంవత్సరపు బడ్జెటు 21వ శతాబ్దం లో భారతదేశం అభివృద్ధి (గతిశక్తి) కి దిశ ను ఇచ్చింది అని ప్రధాన మంత్రి అన్నారు. 'మౌలిక సదుపాయాల కల్పన పై ఆధారపడిన అభివృద్ధి' తాలూకు ఈ దిశా నిర్దేశం మన ఆర్థిక వ్యవస్థ లో అసాధారణ శక్తి ని ప్రవహింపచేస్తుంది; అంతే కాకుండా ఉపాధికల్పన పరం గా అనేక కొత్త అవకాశాల ను కూడా ఏర్పరుస్తుంది అని ఆయన అన్నారు.

ప్రాజెక్టుల ను పూర్తి చేయడం లో, సాంప్రదాయిక పద్ధతుల విషయం లో స్టేక్ హోల్డర్స్ మధ్య సమన్వయ లోపాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావించారు. దీనికి కారణం సంబంధిత వివిధ విభాగాల మధ్య స్పష్టమైన సమాచారం లోపించడం అని ఆయన చెప్పారు. "ప్రధాన మంత్రి గతిశక్తి ఆధారం గా, ప్రస్తుతం ప్రతి అన్ని వర్గాలు సంపూర్ణ సమాచారం తో వాటి వాటి ప్రణాళికల ను రూపొందించుకో గలుగుతాయి. దీనితో దేశ వనరుల ను ఆదర్శప్రాయమైనటువంటి విధం గా ఉపయోగించుకోవడం సాధ్యపడుతుంది" అని ఆయన అన్నారు.

ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధి ని ఏ స్థాయి లో అయితే చేపడుతోందో ప్రధాన మంత్రి స్పష్టం గా వివరిస్తూ, ఈ విషయం లో పిఎమ్ గతిశక్తి యొక్క ఆవశ్యకత ను గురించి నొక్కిచెప్పారు. "2013-14వ సంవత్సరం లో భారత ప్రభుత్వ ప్రత్యక్ష మూలధన వ్యయం దాదాపు గా రెండున్నర లక్షల కోట్ల రూపాయలు గా ఉన్నది కాస్తా 2022-23 సంవత్సరం లో ఏడున్నర లక్షల కోట్ల రూపాయల కు పెంచడం జరిగింది" అని ప్రధాన మంత్రి వివరించారు. "మౌలిక సదుపాయాల కల్పన సంబంధి ప్రణాళిక రచన, అమలు మరియు పర్యవేక్షణ లు పిఎమ్-గతిశక్తి నుంచి ఒక కొత్త దిశ ను అందుకోనున్నాయి. ఇది ప్రాజెక్టుల కు పట్టే కాలాని కే కాకుండా వ్యయం పెరిగిపోవడానికి కూడాను కళ్లెం వేస్తుంది" అని ఆయన అన్నారు.

"సహకారాత్మక సమాఖ్య వాదం సూత్రాన్ని బలపరుస్తూ, మా ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెటు లో రాష్ట్రాల కు సహాయాన్ని అందించేందుకు ఒక లక్ష కోట్ల రూపాయల ఏర్పాటు ను చేసింది. ఈ సొమ్ము ను రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ విధ మౌలిక సదుపాయాల కల్పన తో పాటు ఇతర నిర్మాణాత్మకమైనటువంటి ఆస్తుల కోసం వినియోగించుకోవచ్చును." అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. దుర్గమమైన పర్వత ప్రాంతాల లో సంధానాన్ని మెరుగు పరచడం కోసం నేషనల్ రోప్ వే డెవలప్ మెంట్ ప్రోగ్రామ్, ఇంకా ప్రైమ్ మినిస్టర్స్ డెవలప్ మెంట్ ఇనిషియేటివ్ ఫార్ నార్త్- ఈస్ట్ (పిఎమ్-డిఇవిఐఎన్ఇ) లను గురించి ఆయన ఈ సందర్భం లో ప్రస్తావించారు. పిఎల్ఐ కార్యక్రమం గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, దేశం లో మౌలిక సదుపాయాల రంగం లో పెట్టుబడి పెట్టవలసింది గా ప్రైవేటు రంగాని కి పిలుపు ను ఇచ్చారు.

పిఎమ్ గతి-శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ లో ప్రస్తుతం 400కు పైగా డాటా-లేయర్ లు లభ్యం అవుతున్నాయి అని ప్రధాన మంత్రి వెల్లడించారు. దీనిలో భాగం గా ఇప్పటికే ఉన్నటువంటి మౌలిక సదుపాయాలే కాక ప్రతిపాదిత మౌలిక సదుపాయాల ను గురించి తెలియజేయడం జరురగుతుంది. అలాగే, అటవీ భూములు మరియు అందుబాటు లో ఉన్న పారిశ్రామిక సంపద కు సంబంధించిన సమాచారం కూడా ఇందులో ఉంది అని ఆయన చెప్పారు. ప్రైవేటు రంగం దీనిని వాటి ప్రణాళిక రచన కు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. మరి అదేవిధం గా నేషనల్ మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన ముఖ్యమైనటువంటి సమాచారం అంతా ప్రస్తుతం ఒకే ప్లాట్ ఫార్మ్ లో లభ్యం అవుతోంది అని ఆయన అన్నారు. "దీని కారణం గా వేరు వేరు రకాల అనుమతుల ను మరియు ప్రాజెక్టు ఎలైన్ మెంట్ ను డిపిఆర్ దశ లోనే పొందడం సాధ్యమవుతుంది. ఇది మీ యొక్క నియమావళి పాలన పరమైన భారాన్ని తగ్గించడం లో సైతం సహాయకారి అవుతుంది" అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ప్రాజెక్టులు మరియు ఆర్థిక మండలాల కోసం పిఎమ్ గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ను ఆధారం గా చేసుకోవాలి అని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

"ఈ రోజు కు కూడాను భారతదేశం లో లాజిస్టిక్స్ సంబంధి వ్యయం అనేది జిడిపి లో 13 నుంచి 14 శాతం మేరకు ఉంటున్నట్లుగా భావించడం జరుగుతోంది. ఇది ఇతర దేశాల కంటే చాలా అధికం గా ఉంది. మౌలిక సదుపాయల కల్పన పరమైనటువంటి సామర్థ్యాన్ని మెరుగు పరచడం లో ప్రధాన మంత్రి గతిశక్తి కి చాలా పెద్ద బాధ్యత ఉంది అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ఈ బడ్జెటు లో ప్రస్తావించిన యూనిఫైడ్ లాజిస్టిక్ ఇంటర్ ఫేస్ ప్లాట్ ఫార్మ్ (యుఎల్ఐపి) ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, దీనిని ప్రభుత్వం లోని వివిధ విభాగాలు వాటి అవసరాల కు అనుగుణం గా స్వీకరించడం జరుగుతోంది. ఫలితం గా లాజిస్టిక్స్ సంబంధిత ఖర్చుల ను తగ్గించుకోవచ్చు అన్నారు. "ఆరు మంత్రిత్వ శాఖ లకు చెందిన 24 డిజిటల్ సిస్టమ్స్ ను యుఎల్ఐపి ద్వారా ఏకీకృతం చేయడం జరుగుతోంది. ఇది ఒక నేషనల్ సింగిల్ విండో లాజిస్టిక్స్ పోర్టల్ ను ఆవిష్కరిస్తుంది. ఈ పోర్టల్ లాజిస్టిక్స్ సంబంధిత వ్యయాన్ని తగ్గించడం లో సహాయపడుతుంది" అని ఆయన వివరించారు

ప్రతి విభాగం లో లాజిస్టిక్స్ డివిజన్, మరి అదే విధం గా మెరుగైన సమన్వయం ద్వారా లాజిస్టిక్స్ పరమైన సామర్థ్యం కోసం ఎంపవర్డ్ గ్రూప్ ఆఫ్ సెక్రట్రిస్ ఏర్పాటు ల వంటి కార్యక్రమాల ను గురించి ప్రధాన మంత్రి తెలియజేశారు. పిఎమ్ గతి-శక్తి ద్వారా మన నిపుణులు కూడా చాలా సహాయాన్ని పొందగలుగుతారు. "మన ఎమ్ఎస్ఎమ్ఇ లు ప్రపంచ స్థాయి లో పోటీ పడగలుగుతాయి" అని ఆయన అన్నారు.

మౌలిక సదుపాయాల కల్పన కోసం తగిన ప్రణాళిక రచన మొదలుకొని అభివృద్ధి, ఇంకా ఉపయోగం దశ ల వరకు కూడా ను మౌలిక సదుపాయాల ఏర్పాటు లో సినలైనటువంటి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్ నర్ శిప్ కు గతి శక్తి పూచీ పడుతుంది అని ప్రధాన మంత్రి చెప్పారు. "ఈ వెబినార్ లో, ప్రయివేటు రంగం ఏ విధం గా ప్రభుత్వ వ్యవస్థ తో కలసి పని చేయడం ద్వారా మెరుగైన ఫలితాల ను సాధించవచ్చునో అనే అంశం పైన కూడా మేధోమథనం జరగాలి" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

విద్యా రంగానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుంది : ఎమ్మెల్యే జి. సాయన్న

హైదరాబాద్, ఫిబ్రవరి 28:: విద్యా రంగానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. సాయన్న అన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ర్థులకు ఎమ్మెల్యే జి. సాయన్న స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగానికి లక్షల రూపాయాల నిధులు కేటాయించి, ప్రభుత్వ పాఠశాలను, కళాశాలను అభివృద్ధి పరుస్తుందని తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ వారు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్ , మలబార్ గోల్డ్?, డైమండ్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లన్న 7వ ఆదివారం ఆదాయం ఎంతంటే..

చేర్యాల, ఫిబ్రవరి 28 : కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలల

మహాశివరాత్రికి అందంగా ముస్తాబైన వేములవాడ..!!

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28:(నేటినిజం ప్రతినిధి):రాజన్నసిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం విద్యుద్దీపకాంతులతో జిగేల్‌మంటోంది. తెలంగాణలోనే అతిపెద్ద శైవక్షేత్రం, దక్షిణకాశీగా ఖ్యాతిగాంచిన వేములవాడలో మహాశివరాత్రి జాతర అత్యంత వైభవంగా జరుగనుంది. ఇక్కడ జరిగే ఉత్సవానికి తెలంగాణ జిల్లాల నుంచే కాక పొరుగు రాష్ట్రాలైన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర , ఒడిశా నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. జాతర కోసం జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టింది. మహాశివరాత్రికి ఎలాంటి ఏర్పాట్లు చేశారో ఆలయ ఈవో, వేములవాడ ఎమ్మెల్యే మాటల్లోనే విందాం రండి..

ఓవరాల్ చాంపియన్ కరీంనగర్ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి

కరీంనగర్ ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి): ఇటీవల హైద్రాబాద్లో ఇండియన్ పోటాకాన్ కరాటెడో ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన మొదటి సౌత్ ఇండియా ఆన్లైన్ - ఇ - కటా చాంపియన్ షిప్ కరీంనగర్ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమికి చెందిన విద్యార్థిని , విద్యార్థులు పాల్గొని చక్కని ప్రతిభ కనపరచి ఓవరాల్ చాంపియన్ షిప్ , అత్యధిక మెడల్స్ సాధించి తృతీయ స్థానం గెలుచుకుని ఓవరాల్ చాంపియన్షిప్ కప్ కైవసం చేసుకున్నట్లు ఒకినావా సంస్థల అధనేత కె . వసంత్ కుమార్ తెలిపారు . నిన్న తేది 26-2-2022 రోజున హైద్రాబాద్ లో జరిగిన అవార్డింగ్ సెరిమనీ కార్యక్రమములో విజేతలకు మెడల్స్ సర్టిఫికేట్స్ ప్రధానము చేయగా ఈ కార్యక్రమము ముఖ్య అతిథి ప్రముఖ సీని నటుడు సుమన్ తల్వార్ చేతుల మీదుగా చాంపియన్షిప్ కప్ ను అందుకున్నట్లు ఒకినావా చీఫ్ ఇన్స్ట్రక్టర్ కె . వసంత్ కుమార్ తెలిపారు . ఈ కార్యక్రమములో ఒకినావా కరాటే శిక్షకులు యం.ఏ. మన్నాన్ , టి . శ్రీనివాస్ , అల్లె రమేష్ , క్రాంతికుమార్ , భూమేష్ తదితరులు పాల్గొన్నారు .

కరీంనగర్లో జరిగే కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన సినీ హీరో సుమన్

కరీంనగర్ ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ గోజు రాయ్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చ్ 13 ఆదివారం కరీంనగర్లో డాక్టర్ బిఆర్అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగే 6 వ ఇంటర్ స్టేట్ కరాటే కప్ చాంపియన్షిప్ బ్రోచర్ ను శనివారం రాత్రి హైద్రాబాద్ లో సౌత్ ఇండియా కరాటే పోటీల విజేతలకు మెడల్స్ అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ హీరో డాక్టర్ సుమన్ తల్వార్ ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో కరాటే టోర్నమెంట్ నిర్వాహకులు సీనియర్ మాస్టర్ సురభి వేణుగోపాల్, కరాటే డో అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ వసంత్ కుమార్, కోశాధికారి వి. నరేందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ మన్నాన్ , జగిత్యాల ప్రధాన కార్యదర్శి అలె రమేష్ ,కరీంనగర్ సీనియర్ ఇన్స్పెక్టర్ కెశ్రీనివాస్ ,సురభి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

అంగారక గ్రహంపై చిక్కుకున్నా ఆదుకుంటాం: కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:అంగారక గ్రహంపై చిక్కుకున్నా భారతీయ రాయబార కార్యాలయం ఆదుకుంటుందని కేంద్ర మంత్రి జనరల్ వీకే సింగ్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానమిదేనన్నారు. యుద్ధ వేళ నలుగురు కేంద్ర మంత్రులను ఆయన ఉక్రెయిన్ పొరుగుదేశాలకు పంపడంపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ నుంచి భారత విద్యార్థులను సురక్షితంగా తీసుకువచ్చే కార్యక్రమాన్ని సమన్వయ పరిచే బాధ్యత కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరి, జోతిరాధిత్య సింధియా, రిజీజూ, వి.కె.సింగ్‌కు మోదీ అప్పగించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

హైదరాబాద్, ఫిబ్రవరి 28: శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్‌పేట్ డివిజన్ ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీకి చెందిన భాస్కర్‌రెడ్డికి సీఎం సహాయ నిధి పథకం కింద ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 28,000 ఆర్థిక సాయం చెక్కును కార్పొరేటర్ రోజాదేవితో కలిసి విప్ గాంధీ సోమవారం తన నివాసంలో అందించారు.

ఈ సందర్భంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ప్రజలకు అన్ని సందర్భాలలో అండగా నిలుస్తున్నదని గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, రఘునాథ్‌రెడ్డి, గురుచరణ్ దూబే, సువర్ణ పాల్గొన్నారు.

వేములవాడలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28:(నేటినిజం ప్రతినిధి):విలన్స్ పుట్టినరోజు సందర్భంగా వేములవాడ సోమవారం లేడీస్ టైలర్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమేశ్వర్ మాట్లాడుతూ వస్త్రధారణ వివిధ రకాల డిజైన్లు తీసుకురావడంలో జరుగుతుందన్నారు టైలర్ డే అంటే కుట్టు మిషన్ తయారు చేసిన వారు విలియమ్స్అని అందుకు గాను ఆయన పుట్టినరోజు సందర్భంగా టైలర్స్ డే జరుపుకుంటారు మనిషిని అందంగా తయారు చేయడంలో ఒక టైలర్ సాధ్యం అన్నారు ఈ కార్యక్రమంలో ఖజా నయూముద్దీన్ (పాషా) సురేష్ సింగర్ శీను సత్యం సంగీత రాధిక లలిత రేఖ ఆశ తదితరులు పాల్గొన్నారు

భక్తులకు అన్ని విధాల సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం -ఎమ్మెల్యే చెన్నమనేని

రాజన్న భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం.

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28:(నేటినిజం ప్రతినిధి):మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజన్న భక్తులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నుండి దేవాలయ పార్కింగ్ వరకు ఉచిత బస్సుల సేవలను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉన్నదని పేదల దైవం మన రాజన్న అని వచ్చిన భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. భక్తులకు 14 ఉచిత బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు అన్ని విధాలా సౌకర్యాల ఏర్పాటు, భక్తులకె మొదట దర్శనం ఏర్పాట్లు ప్రాధాన్యత కల్పిస్తూ రాజన్న భక్తులకు శివార్చన ద్వారా నేడు, రేపు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్.పి చైర్మన్ న్యాలకొండ అరుణ , మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి ఈ.ఓ రమాదేవి , ఏ.ఎం.సి చైర్మన్ గడ్డం హనుమాండ్లు ,టీఆర్ఎస్ తెరాస పార్టీ పట్టణ అధ్యక్షుడు

పుల్కం రాజు, తెరాస పట్టణ అధ్యక్షుడు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, దేవస్థాన రెనోవేషన్ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు శ్రీనివాసరావు , మారం కుమార్ , నరాల శేఖర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అటవీశాఖ కొత్త సారధిగా డోబ్రియల్.. పీసీసీఎఫ్‌గా నియమించిన ప్రభుత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 28:తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కొత్త అధిపతిగా సీనియర్ ఐ.ఎఫ్.ఎస్ అధికారి రాకేష్ మోహన్ డోబ్రియల్ ఎంపికయ్యారు. ప్రస్తుతం పీసీసీఎఫ్ గా ఉన్న ఆర్. శోభ పదవీ విరమణ (28.02.2022) పొందటంతో డోబ్రియల్ కు పీసీసీఎఫ్ (ఖఇఇఈ) గా, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ (ఊనీఈఈ) గా పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డోబ్రియల్ సోషల్ ఫారెస్ట్రీకి పీసీసీఎఫ్ గా, తెలంగాణకు హరితహారం రాష్ట్ర నోడల్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. హరితహారం విజయవంతంలో తనవంతు పాత్ర పోషించారు. అలాగే సీనియారిటీ ప్రకారం కూడా ముందున్నారు. దీంతో ఆయనకే పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ లాంచనాల తర్వాత పూర్తి స్థాయి పీసీసీఎఫ్ గా ఆయన కొనసాగే అవకాశం ఉంది.

ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన డోబ్రియల్ 1987 లో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ లో చేరారు. ట్రైనింగ్ తర్వాత 1989లో పాల్వంచ సబ్ డీఎఫ్ఓగా మొదటి పోస్టులో అపాయింట్ అయ్యారు. ఆతర్వాత 1991 -94 దాకా భద్రాచలం డివిజనల్ ఫారెస్ట్ అధికారిగా పనిచేశారు. అదే హోదాలో 2002 వరకు వరంగల్, బెల్లంపల్లి డివిజన్లలో పనిచేశారు. కన్జర్వేటర్ గా పదోన్నతి పొందిన తర్వాత అడిషనల్ సెక్రటరీ హోదాలో సచివాలయంలో వ్యవసాయ శాఖ, ఉన్నత విద్యాశాఖల్లో వివిధ హోదాల్లో డిప్యుటేషన్ పై పనిచేశారు. ఆ తర్వాత స్పెషల్ సెక్రటరీ హోదాలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా వివిధ యూనివర్సిటీలకు ఇంఛార్జి వైస్ ఛాన్సిలర్ గా కూడా పనిచేశారు(2003-14 వరకు). తెలంగాణ ఏర్పాటు తర్వాత 2015 లో అదనపు పీసీసీఎఫ్ హోదాలో తిరిగి అటవీ శాఖలో చేరి, విజిలెన్స్, ఫారెస్ట్ ప్రొటెక్షన్ విధులు నిర్వహించారు.

2016లో తెలంగాణకు హరితహారం నోడల్ ఆఫీసర్ గా నియమితులై ఇప్పటిదాకా పనిచేశారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన హరితహారాన్ని విజయవంతం చేయటంలో, పచ్చదనం పెంపుకు అన్ని శాఖల సమన్వయంలో డోబ్రియల్ కీలకపాత్ర పోషించారు. 2020 లో పీసీసీఎఫ్ ర్యాంకు పొందిన ఆయన 2025 ఏప్రిల్ వరకు సర్వీసులో కొనసాగుతారు. పీసీసీఎఫ్ గా నియమితులైన డోబ్రియల్ ను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పదవీ విరమణ పొందిన పీసీసీఎఫ్ ఆర్. శోభ, అటవీశాఖ ఉన్నతాధికారులు, స్టేట్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్, రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్, జూనియర్ ఆఫీసర్ల సంఘం, సిబ్బంది అభినందించారు.

నిరుపేద విద్యార్థికి ఎమ్మెల్యే చేయూత

హైదరాబాద్, ఫిబ్రవరి 28:నిరుపేద విద్యార్థిని వైద్య విద్య కోసం పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆర్థిక చేయూత అందించేందుకు ముందుకు వచ్చారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి భవాని మెదక్ జిల్లాలోని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది. సోమవారం కుటుంబ సభ్యులు భవాని వైద్య విద్య కోసం సహాయం చేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కోరగా? ఏడాదికి 20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తానని ఎమ్మెల్యే దాసరి హామీ ఇచ్చారు. భవాని కుటుంబం సభ్యులు ఎమ్మెల్యే దాసరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అంతా అమెరికావల్లే : ఉత్తర కొరియా..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:ఉక్రెయిన్‌పై రష్యా వ్యవహారంలో ప్రపంచదేశాలు, ప్రత్యేకించి పశ్చిమ దేశాలు పుతిన్‌పై మండిపడుతూంటే ఉ.కొరియా మాత్రం అమెరికానే తప్పుపట్టింది. అసలు ఈ యుద్ధానికి మూలకారణం అమెరికాయేనని ఆరోపించింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య నేపథ్యంలో తొలిసారిగా స్పందించిన ఉత్తర కొరియా, విదేశాంగశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ఓ విశ్లేషాత్మక వ్యాఖ్యను పోస్ట్ చేసింది. ప్రపంచంలో సైనికపరంగా ఆధిపత్యపు అభిజాత్యంతో అమెరికా వ్యవహరించడంవల్లే సంక్షోభం ఏర్పడిందని, రష్యా ఆత్మరక్షణ కోసం దాడి చేయకతప్పని స్థితిని అమెరికా కల్పించిందని పేర్కొంది. ఈ మేరకు ఉత్తర కొరియాలోని సొసైటీ ఫర్ ఇంటర్నేషనల్ పాలిటిక్స్ స్టడీ అనే సంస్థకు చెందిన రి జి సాంగ్ అనే పరిశోధకుడి పేరుతో ఈ విశ్లేషణను పోస్ట్ చేశారు.

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కొనసాగుతున్నప్పటికీ ఉత్తర కొరియా ఏ మాత్రం పట్టించుకోకుండా తన మానాన తను వ్యవహరిస్తోంది. అమెరికాకు చిర్రెత్తేలా మరోసారి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగం ఆదివారంనాడు నిర్వహించిందని దక్షిణ కొరియా, జపాన్ ధ్రువీకరించాయి. జనవరిలో పదేపదే క్షిపణి ప్రయోగాలు నిర్వహించిన ప్యాంగ్‌యాంగ్ నెలరోజుల తరువాత మళ్లీట ఇప్పుడు మరోసారి క్షిపణిని పరీక్షించింది. ప్యాంగ్‌యాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని తూర్పుతీర ప్రాంతం సునన్‌లో ఈ పరీక్ష నిర్వహించినట్లు సియోల్ పేర్కొంది. జనవరి 16న ఇక్కడినుంచే స్వల్పశ్రేణి క్షిపణులను ప్రయోగించింది. కాగా ఆదివారంనాడు గరిష్టంగా 620 కి.మి. దూరంలోని లక్ష్యాలను ఛేదించగల బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించినట్లు ప్రకటించింది.

జపాన్, ద.కొరియా సహా ఈ ప్రాంతం భద్రతకు ఉ.కొరియా సవాలు విసురుతోందని జపాన్ రక్షణ మంత్రి నొబూకిషి వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ సమాజానికి ఉ.కొరియా దుందుడుకు వైఖరి ఆందోళనకలిగిస్తోందని తప్పుపట్టిన అమెరికా, ఈ క్షిపణులవల్ల తక్షణ ప్రమాదం ఉండదని అమెరికా వ్యాఖ్యానించింది. జనవరి 30 చివరిసారిగా హాసాంగ -12 దీర్ఘశ్రేణి బాలిస్టిక్ మిసైల్‌ను ఉ.కొరియా ప్రయోగించింది.

ద.కొరియాలో మార్చి 9న అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దాయాది ఉ.కొరియా ఈ ప్రయోగం చేయడం గమనార్హం. ఉ.కొరియా వైఖరి విచారకరంగా ఉందని ద.కొరియా వ్యాఖ్యానించింది.

జర్నలిస్టుల హక్కుల సాధనకై కలిసికట్టుగా పోరాడుదాం

- అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

-టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28:(నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన జర్నలిస్టందరికి ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని టీ యు డబ్ల్యు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున స్థానిక మహదేవ్ ఫంక్షన్ హాల్ లో ప్రెస్ క్లబ్ హెచ్ 143 సాధారణ సమావేశం నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సతీమణి కామ్రేడ్ పద్మక్క, వివిధ కారణాల చేత మరణించిన జర్నలిస్టులకు సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం లాయక్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన విలేకర్ల అందరికీ అక్రిడేషన్ కార్డులతో పాటు నివేశన స్థలాల ను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను కలిసికట్టుగా పోరాటం చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.జర్నలిస్ట్ లపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి పాశం భాస్కర్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ రసూల్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం స్టాలిన్ ఆత్మకథా పుస్తకాన్ని ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

చెన్నై, ఫిబ్రవరి 28:: తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ ఆత్మకథా పుస్తకాన్ని కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ సోమవారం ఆవిష్కరించారు. చెన్నైలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, బిహార్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ హాజరయ్యారు. తన పుస్తకానికి స్టాలిన్ 'ఉంగలిల్ ఒరువన్' (మీలో ఒకరు) అనే పేరు పెట్టారు. మొదటి పుస్తకాన్ని తమిళనాడు మంత్రి దురైముగురన్‌కు రాహుల్ అందజేశారు.

రాజిపేట్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

మెదక్ ఫిబ్రవరి 28 (నేటి నిజం ప్రతినిధి) హావేలి ఘనపూర్ మండలం రాజిపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సందర్శించారు. స్థానిక సర్పంచ్ ఎంపీటీసీలు సరితా సాయా గౌడ్, దుర్గారావు గార్లతో కలిసి జెడ్పీహెచ్ఎస్ ఇంచార్జి హెచ్ఎంతో మాట్లాడిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు పాఠశాల మౌలిక వసతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, పీఈటీ ల పోస్టులు ఖాళీ ఉన్నాయి తెలుసుకున్న ఎమ్మెల్సీ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భర్తీ చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. మన ఊరు-మన బడి ప్రణాళిక కింద ఎంపిక చేయబడినప్రాథమిక పాఠశాల హెచ్ఎం తో కూడా మాట్లాడిన ఎమ్మెల్సీ గారు మౌళిక వసతులు అయిన నూతన గదులు, శౌచాలయం, వంటగదుల నిర్మాణాలను భవిష్యత్ కోణంలో ఆలోచించి అధికారులకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రయోగాలను చూసి వారిని ఎమ్మెల్సీ గారు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గారితో హావేలి ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, హావేలి ఘనపూర్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు, సర్పంచులు నార్ల సాయిలు, యామి రెడ్డి, మహిపాల్ రెడ్డి, దేవగౌడ్, నోముల శ్రీకాంత్, కిషన్ నాయక్, జానకి రాం రెడ్డి, శ్రీను నాయక్, రాజా సింగ్, లక్ష్మీ నారాయణ, ఎంపీటీసీలు చిట్యాల శ్రీనివాస్, సిద్ది రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, పార్టీ యువ నాయకులు ప్రతాప్ రెడ్డి, ప్రశాంత్, వెంకట్ లు ఉన్నారు

జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి ...!

-జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్.

మెదక్, ఫిబ్రవరి 28 (నేటి నిజం ప్రతినిధి)జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందుల కలగుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ అన్నారు. సోమవారం ఏడుపాయల జాతర ఏర్పాటు పనుల పురోగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర ఎర్పాట్లపై ఇప్పటివరకు మూడు సార్లు సమావేశాలు ఏర్పాటు చేయడంతోపాటు పనులను పర్యవేక్షిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశామన్నారు. ఏడుపాయల వన దుర్గమాత ఆలయ ప్రాంగణంలో శివలింగం ఏర్పాటు, పూల అలంకరణ రాత్రి వరకు పూర్తవుతుందని అన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు మంత్రి వర్యులు వన దుర్గామాతకు పట్టు వస్త్రాలు సమర్పించి జాతరను ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు పాటిస్తున్నామని అన్నారు. ఇందుకోసం 1200 మంది పోలీసు సిబ్బంది, 600 మంది పారిశుద్ధ్య కార్మికులు, మరో 400ల మంది ఇతర సిబ్బందికి విధులు కేటాయించామని, వారు భగవత్కార్యంగా భావించి అంకితభావంతో పనిచేసి జిల్లా యంత్రాంగానికి మచ్చ రాకుండా చూడాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని ఉపేక్షించేది లేదని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ ట్రైనీ కలెక్టర్ అశ్విని వాకాడె, ఆర్డీఓలు సాయిరామ్, వెంకట ఉపేందర్రెడ్డి, శ్యామ్ ప్రకాశ్, డిపిఓ తరుణ్కుమార్ లతో కలిసి నాగ్సానిపల్లి, టేకుల గడ్డ వద్ద ఏర్పాటు చేసిన బస్సు ప్రయాణ ప్రాంగణంను పరిశీలించి పోలీసులకు ట్రాఫిక్ నియంత్రణా చర్యలను వివరించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.